VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 359, పేజీలు - 08
మంగళవారం, ఏప్రిల్ 16, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456



# రేవంత్ టార్గెట్ రీచ్ అయ్యేనా.?

## - ఇబ్బంది పడేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల జోష్‌ను లోక్‌సభ ఎన్నికల్లోనూ కొనసాగించాలని సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 64 సీట్లు గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తర్వాత బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఆ పార్టీ బలం సీపీఐతో కలిసి 68కి పెరిగింది. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు.

**టార్గెట్ 14..**

ఇక లోక్‌సభ ఎన్నికల్లో కనీసం 14 సీట్లు గెలవాలని రేవంత్‌రెడ్డి టార్గెట్ పెట్టుకున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ బలహీన పడిన నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుందని భావిస్తున్నారు. తమ వంద రోజుల పాలనలో ప్రవేశపెట్టిన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం తదితర పథకాలు లోక్‌సభ ఎన్నిల్లో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని రేవంత్ ధీమాగా ఉన్నారు. కానీ, గ్రౌండ్ లెవల్ మరోలా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారీ టార్గెట్‌తో రేవంత్ ఇబ్బంది పడతారని కొంతమంది పేర్కొంటున్నారు. ఏరకంగా చూసిన కాంగ్రెస్ 10 నుంచి 11 స్థానాలకు మించి గెలవలేదని అంటున్నారు.

**బీఆర్ఎస్ బలహీనతపైనే నమ్మకం..**

అసెంబ్లీ ఎన్నికల తర్వాత క్రమంగా బలహీన పడుతున్న బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల్లో తమకు బలంగా మారుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న ఓటర్లు ఈసారి కాంగ్రెస్‌కు ఓటేస్తారని లెక్కలు వేసుకుంటున్నారు. బీజేపీకి ఓటు బ్యాంకు ఆ పార్టీకి ఉన్నా కాంగ్రెస్ ఇంకా బీఆర్ఎస్ ఓటు బ్యాంకు మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ గెలుపునకు

6లో ▶

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

## ఈడీకి సుప్రీంకోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించి మనీ లాండరింగ్ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తన అరెస్టును సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ పై వెంటనే విచారణ చేపట్టేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించలేదు. దీనికి సంబంధించి ఈడీకి నోటీసులు జారీ చేసిన న్యాయస్థానం తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. కాగా, ఈ కేసులో తన అరెస్ట్, ట్రయల్ కోర్టు కస్టడీ సవాల్ చేస్తూ కేజ్రీవాల్, ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా ఈడీ చర్యలను న్యాయస్థానం సమర్థించింది. ఉన్నత న్యాయస్థానం నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్ ను స్వీకరించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం సోమవారం ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్ 24లోగా తమ స్పందన తెలియజేయాలని ఈడీని ఆదేశించింది. దీనిపై ఏప్రిల్ 29 తర్వాత విచారణ చేస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. అటు, రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్ కు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. ఆయనకు

6లో ▶

# దేవుడు పెద్ద స్క్రిప్టే రాశాడేమో

- దాడి ఘటనపై సీఎం జగన్ ఫస్ట్ రియాక్షన్
- దేవుడు ఇంకా పెద్ద స్క్రిప్ట్ రాశాడమోనన్న జగన్
- దాడులతో మీ బిడ్డ అదరడు, బెదరడు
- దాడులతో మీ ఓటమి ఆగదు
- విపక్షాలకు జగన్ వార్నింగ్




**విజయవాడ (ప్రశ్న న్యూస్)** విజయవాడలోని మేమంతా సిద్ధం ర్యాలీలో తనపై జరిగిన రాయిదాడిపై ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. గాయం కారణంగా మేమంతా సిద్ధం బస్సుయాత్రకు ఆదివారం విరామం ఇచ్చిన జగన్ సోమవారం తిరిగి ప్రారంభించారు. యాత్రలో భాగంగా గుడివాడ నియోజకవర్గానికి చేరుకున్న వైఎస్ జగన్ తనపై జరిగిన రాళ్లదాడి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుడివాడలోని నాగవరప్పాడు వద్ద జరిగిన మేమంతా సిద్ధం సభలో తన గాయం గురించి జగన్ మాట్లాడారు. "ఒక్క జగన్ మీద టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ ఇంతమంది కలిసి దాడులు చేస్తున్నారు. ఎంతమంది దాడి చేసినా మీ బిడ్డ అదరడు, బెదరడు. ఎందుకంటే మీ బిడ్డ కురుక్షేత్రంలో అభిమన్యుడు కాదు అర్జునుడు. కురుక్షేత్రంలో అర్జునుడి మీద ఒక బాణమేస్తే ఆయన భయపడలేదు. జగన్ మీద ఒక్క రాయి వేసినంత మాత్రాన వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో వైసీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు. ఈ స్థాయికి వారు దిగజారంటే ఎన్నికల్లో విజయానికి వైసీపీ

6లో ▶

# తెలంగాణలో మరో ఫ్యామిలీ అధికారంలోకి వచ్చిందంతే

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై మండిపడిన కిషన్ రెడ్డి
- 30 లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ బియ్యం సేకరణకు కేంద్రం ఆమోదం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. తెలంగాణలో గజదొంగలు పోయి ఘరానా దొంగలు వచ్చారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం పోయి సోనియా ఫ్యామిలీ రావడం తప్పితే రాష్ట్రంలో వచ్చిన మార్పేం లేదన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రైతులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో సోమవారం ఉదయం చేపట్టిన దీక్ష కిషన్ రెడ్డి, సాయంత్రం విరమించారు. తెలంగాణలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలను ఇంకా అమలు చేయట్లేదని కిషన్‌రెడ్డి ఆరోపించారు. అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పి ఇంకా చేయలేదని

6లో ▶

# ఏపీ, తెలంగాణ సీఎస్‌ల కీలక భేటీ

## - ప్రశాంత ఎన్నికల కోసం కీలక నిర్ణయాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏపీలో జరగనున్న అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలు తెలంగాణలో రాబోయే సాధారణ ఎన్నికల కోసం కసరత్తు జరుగుతోంది. ఎన్నికలను పారదర్శకంగా, ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు మరింత సమన్వయంతో పని చేయాలని తెలుగు రాష్ట్రాలు నిర్ణయించాయి. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లోని డా.బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అంతర్ రాష్ట్ర ఎన్నికల సంబంధిత అంశాలపై

6లో ▶

# ఎన్నికల్లో ధనప్రవాహం

- నెలరోజుల్లో రూ.4650 కోట్లు సీజ్
- రోజుకు రూ.100కోట్లు

6లో ▶



# మోదీ వద్ద కేసీఆర్ సుపారీ



## - కవిత కోసం లొంగిపోయారు

- మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్న రేవంత్ రెడ్డి
- పేదలు, బీసీ కులాలకు టిక్కెట్లు ఇచ్చామన్న ముఖ్యమంత్రి
- బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందం పెట్టుకున్నాయని ఆరోపణ
- మంత్రులు రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారని కితాబునిచ్చిన ముఖ్యమంత్రి
- తనపై కోపం ఉంటే తనతో కొట్లాడాలన్న రేవంత్ రెడ్డి
- అగస్ట్ లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న ముఖ్యమంత్రి

6లో ▶

# రాయో, వస్తువో తగిలి మాయం అయిందా?

## - పలాసలో చంద్రబాబు ప్రజాగళం సభ

- సర్దార్ గౌతు లచ్చన్న ప్రస్తావనతో ప్రసంగం ప్రారంభించిన చంద్రబాబు
- మంచం మీద ఉన్న ముసలమ్మ కూడా బటన్ నొక్కుతుందని వ్యాఖ్యలు
- గాలోళ్లను తయారుచేశాడని విమర్శలు, కొవ్వు తగ్గిస్తాం అంటూ హెచ్చరికలు



**పలాస (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా పలాసలో ప్రజాగళం సభకు హాజరయ్యారు. తన ప్రసంగాన్ని సర్దార్ గౌతు లచ్చన్న ప్రస్తావనతో ప్రారంభించారు. సర్దార్ గౌతు లచ్చన్న ఒక స్వాతంత్ర్య సమర యోధుడే కాకుండా, ప్రజల కోసం, రైతుల కోసం ఆ రోజుల్లోనే శ్రీకాకుళం నుంచి చెన్నైకి రైతు మార్చ్ నిర్వహించిన మహానాయకుడు అని కీర్తించారు. తాను 1978లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గౌతు లచ్చన్న కూడా ఎమ్మెల్యేగా ఉన్నారని, ఆయన పట్టుదల తనను ఆకట్టుకునేదని వివరించారు. ఎప్పుడూ విశ్రమించకుండా, పేదల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి గౌతు లచ్చన్న అని స్పష్టం చేశారు. ఆయన కుమారుడిగా గౌతు శివాజీ ఈ నియోజకవర్గానికి ఎనలేని సేవలందించారని, అలాంటి కుటుంబం నుంచి వచ్చిన గౌతు శిరీష ఎన్నో అవమానాలు ఎదుర్కొందని అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యే అయినవారికే అన్ని తోకలు వస్తే, మూడు తరాలుగా రాజకీయాలు చేస్తున్నవారికి ఎంత పవర్ ఉండాలి? అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆ పవర్ ఉపయోగిస్తే వీళ్ల (వైసీపీ నేతలు) ఎంత? అది వీళ్ల తప్పు కాదు పెద్ద సైకో చిన్న సైకోలను తయారుచేశాడని అన్నారు. ఇక, ఆనాడు కింజరాపు ఎర్రన్నాయుడికి కేంద్రమంత్రి పదవి ఇచ్చామని వెల్లడించారు. యువ ఎంపీ రామ్మోహన్ నాయుడు తండ్రికి తగిన బిడ్డ అని కొనియాడారు. రాష్ట్రంలో దొంగలుపడ్డారని, అందరం కలిసి కాపాడుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ ఐదేళ్ల పాటు ప్రజలు అనేక బాధలు పడ్డారని వివరించారు. ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు జనసైనికులు కూడా సిద్ధమయ్యారని తెలిపారు.

6లో ▶

# కవితకు 23 వరకు కస్టడీ

- కవిత విచారణకు సహకరించలేదు
- తప్పుదోవ పట్టించేలా సమాధానాలు చెప్పారన్న సీబీఐ
- ఇది సీబీఐ కస్టడీ కాదు బీజేపీ కస్టడీ అన్న కవిత
- రౌస్ అవెన్యూ కోర్టు ఆవరణలో ఎమ్మెల్సీ కవిత



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు షాక్ తగిలింది. రౌస్ అవెన్యూ కోర్టు ఆమెకు ఈ నెల 23 వరకూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించాలని సీబీఐ కోరగా 9 రోజుల కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. లిక్కర్ కేసులో మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న ఆమెను సీబీఐ అరెస్ట్ చేసింది. అనంతరం కోర్టులో హాజరు పరచగా 3 రోజుల సీబీఐ కస్టడీకి అప్పగించింది. ఈ క్రమంలో కవితను సీబీఐ ప్రశ్నించిన అనంతరం గడువు ముగియడంతో సోమవారం కోర్టులో హాజరు పరిచారు. దీంతో జ్యుడీషియల్ కస్టడీ విధించింది. అధికారులు ఆమెను తీహార్ జైలుకు తరలించారు.

6లో ▶

# వైఎస్సార్ మార్క్ కాదు, జగన్ మార్క్ పాలన

## - ఏపీలో హత్యా రాజకీయాలు, రౌడీపాలన



**కడప (ప్రశ్న న్యూస్)** ఏపీలో ప్రస్తుతం జరుగుతున్నది వైఎస్సార్ మార్క్ పాలన కాదు, జగన్ మార్క్ పాలన. సీఎం జగన్ వైఎస్సార్ పేరును పూర్తిగా కనుమరుగు చేస్తున్నారు. పథకాల్లో వైఎస్ఆర్ పేరు మాయం. సాక్షి టీవీలో సైతం పేరు వైఎస్సార్ మాయం అంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఏపీలో ఉన్నది రౌడీల పాలన, హత్యా

6లో ▶

# దేశ ప్రజలు మళ్లీ మోడీ ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారు

**- భారతదేశ అభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యం - మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటా**
**- మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ - ఈటెల సమక్షంలో బీజేపీలో చేరిన కార్పొరేటర్ మన్నెం విజయలక్ష్మి సుబ్బారావు**




**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** దేశ ప్రజలందరూ మళ్లీ మోడీ ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారని, భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే అది కేవలం ప్రధాని మోడీతోనే సాధ్యమవుతుందని, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి తాను ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో 1వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ మన్నెం విజయలక్ష్మి సుబ్బారావు దంపతుల ఆధ్వర్యంలో వందలాది కార్యకర్తలతో కలిసి బాచుపల్లి హరితవనం కాలనీలో బీజేపీలో చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మన్నెం విజయలక్ష్మి సుబ్బారావులు కలిసి వందలాది మంది కార్యకర్తలు, మహిళా కార్యకర్తలతో కలిసి ఈటెల రాజేందర్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. వారందరికీ ఈటెల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో రాజకీయ భవిష్యత్తుపై నమ్మకంతో పార్టీలో చేరిన కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు దంపతులకు ఇచ్చిన మాటకి కట్టుబడి వారి రాజకీయ భవిష్యత్ కోసం హామీ ఇస్తున్నానని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేసిందని, అంతేకాకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరిగెత్తించకుండా ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తి చేయకుండా మోసం చేసిందని ధ్వజమెత్తారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ హామీలు ఇచ్చి గద్దనెక్కి 66 హామీలు ఇచ్చి అమలు చేయడానికి ఖజానాలో డబ్బులు లేక ప్రజలను నట్టేట మోసం చేయడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికే చెల్లిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ప్రజలకు ఇచ్చిన 66 హామీలను పూర్తి చేస్తామని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, దేశంలో మళ్లీ వచ్చేది ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వమే కాబట్టి మల్కాజ్‌గిరి పార్లమెంటరీ 70 శాతం అర్బన్ ప్రాంతం కాబట్టి మౌలిక వసతుల కల్పనకు కేంద్రం నుండి నిధులు ఎక్కువ మొత్తంలో తెచ్చి అభివృద్ధి చేస్తామని ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. మోడీ ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లో భారతదేశాన్ని ఆర్థిక, వాణిజ్య, సైనిక, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచంలోనే అగ్రదేశాల పక్కన నిలపడం పట్ల ప్రధాని మోడీ కృషి ఏవిధంగా ఉందో ప్రజలందరూ అర్థం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా ఐదవ ఆర్థిక వ్యవస్థ దేశంగా, ప్రపంచ దేశాలకి కరోనా వ్యాక్సిన్‌లను అందించిన దేశంగా, ప్రపంచ దేశాలు భారత దేశ దౌత్య సంబంధాల కోసం ఎదురుచూసే విధంగా తయారు చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం, కాశ్మీర్ సమస్య పరిష్కారం, పాకిస్తాన్, చైనాతో సరిహద్దుల సమస్య, ఉగ్రవాద సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్న మోడీ ప్రభుత్వం దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పిన విధంగానే మౌలిక వసతుల కల్పనకు నిధుల కేటాయింపు మల్కాజిగిరిలో బిజెపి అభ్యర్థి గెలుపు ద్వారా సాధ్యం అవుతుందని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.

మల్కాజిగిరి బిజెపి అభ్యర్థిగా ఈటెల రాజేందర్‌ను గెలిపిస్తే ప్రజల మెచ్చే నాయకుడిగా పనులు చేస్తానని, నీతి నిజాయితీతో పని చేయడమే కాకుండా మా మల్కాజిగిరి ఎంపీ అని ప్రజలు కాలార్ ఎగరేసి చెప్పుకునే విధంగా ఉంటానని, మల్కాజిగిరి అభివృద్ధికి మనసా, వాచా, కర్మణా కట్టుబడి ఉంటానని ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. ఈ చేరికల కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జిల్లా ఇంచార్జ్ మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భరత్ సింహారెడ్డి, కూకట్‌పల్లి అసెంబ్లీ ఇంఛార్జ్ కాంతారావు, రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, పార్లమెంట్ కో-కన్వీనర్ డాక్టర్ రాజు, నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్, దుండిగల్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ ఆంజనేయులు, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, సుమన్ రావు, కళ్యాణ్ చక్రవర్తి, నిజాంపేట్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణ, నరేంద్ర చౌదరి, బిక్షపతి యాదవ్, బిజెపి నాయకులు, వివిధ కాలనీల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానేరు పరివాహక దొంగ వేబిల్లు ఇసుక అక్రమ రవాణా క్వారీలతో రోడ్లు విధ్వంసం




**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని నియోజకవర్గ పరిధిలోని మానేరును ఆనుకొని వివిధ ప్రాంతాలలో ఉన్న ఇసుక కారీలు ప్రతినిత్యము దొంగ ఇసుకను తరలిస్తున్న ఆయకట్టు ప్రాంతాలలో ఉన్న పేద ప్రజల జీవితాలు విగత జీవులుగా అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్న పట్టించుకునే నాధుడే కరువైనాడు, దొంగ వే బిల్లులతోని ఇసుక లారీలలో ఓవర్ లోడ్ వల్ల రోడ్లు అధ్వానంగా తయారై పేద ప్రజల ప్రాణాలు పోయినా కూడా వారిని పట్టించుకునే అధికారులు కరువైనారు, ఇట్టి ఇసుక మాఫియా తోటి కోట్లకు పడగలెత్తుతున్న ఇసుక క్వారీ యజమానులు చేస్తున్న ఆగడాలను ప్రజా ప్రభుత్వ పరిపాలన లోగుట్టుతోనే ఈ ఇసుక దందా నడుస్తుందా అనే అనుమానాలు ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే నేటి ప్రభుత్వం కూడా అదే ధోరణి అవలంబిస్తుంది. ఈ మానేరు పరివాహక ప్రాంతంలో ఈ దొంగ ఇసుక మానేరు నుండి తీస్తుంటే భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. పర్యావరణం క్షీణించిపోయి మానవ మనగడే ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. కాబట్టి ఇకనుండి అయినా ఈ దొంగ అక్రమ ఇసుక రవాణా దొంగ వేబిల్లుల బాగోతాలను దర్యాప్తు చేసి తక్షణమే రోడ్ల విధ్వంసాలను అరికట్టాలని ప్రభుత్వ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

**-శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని శేరిలింగంపల్లి ఎంఎల్ఏ అరెకాపూడి గాంధీ అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసం వద్ద ఎన్నికల ప్రచార వాహనాలను కార్పొరేటర్లు మాధవరం రంగారావు,నార్నె శ్రీనివాసరావు లతో కలిసి జెండా ఊపి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.అందులో భాగంగా ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. గల్లీ,గల్లీ,వాడా,వాడాల తిరిగి ప్రచారం ముమ్మరం చేస్తామని , కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దామని, ఎమ్మెల్యే గాంధీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దామని,అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదామని ఎమ్మెల్యే తెలియచేసారు. కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని, బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు భిక్షపతి ముదిరాజు, సంతోష్ రావు, కాశినాథ్ యాదవ్,చిన్నోళ్ల శ్రీనివాస్, రాజేష్ చంద్ర, రాము, జగన్,తదితరులు పాల్గొన్నారు.

## సగరసంఘం ఆధ్వర్యంలో భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పాదయాత్ర

**- పాదయాత్రకు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టిన కొత్తగూడెం సగర సంఘం మహిళలు**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవానికి భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు 9వ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సగర సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.మంగళ హారతులతో మహిళలు బ్రహ్మరథం పట్టారు.జిల్లా అధ్యక్షులు కొడిపాక మల్లేశం సగర ఆధ్వర్యంలో వందలాది మంది సగరులు పాదయాత్రకు ఘన స్వాగతం పలికి కొత్తగూడెం పట్టణంలో పాదయాత్రను కొనసాగించారు.జైశ్రీరామ్..జై భగీరథ.. జై సగర..సగరుల ఐక్యత వర్ధిల్లాలి..అనే నినాదాలతో మార్మోగించారు.ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ శ్రీరాముని వారసులుగా తాము భద్రాచలంలో జరగనున్న కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను ప్రతి ఏటా సమర్పించే ఆనవాయితీని ఈ సంవత్సరం ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రారంభ సంవత్సరం కావడంతో భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పాదయాత్రను కొనసాగిస్తున్నామని తెలిపారు.భవిష్యత్తులో ఇక ప్రతి ఏటా సగరులం భద్రాచలం కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను,తలంబ్రాలను, వడిబియ్యం అందిస్తామని తెలిపారు.17వ తేదీన జరగనున్న కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో సగరులు సీతారామచంద్రస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బుధవారం భద్రాచలంలో జరగనున్న కళ్యాణ మహోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా సగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి సగర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ సగర, సగర సంఘం సీనియర్ నాయకులు కృష్ణ సగర, గుంటి మల్లేష్ సగర, రమణయ్య సగర, కనుగుల లక్ష్మీనారాయణ సగర, స్వరూప సగర, రాధిక సగర తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి లోకసభ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్





**మంథని (ప్రశ్న న్యూస్ )** పెద్దపెల్లి లోకసభ స్థానము నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ వివిధ పార్టీలలో మారుతూ ప్రజల కష్ట సుఖాలను పట్టించుకోకుండా రెండు రోజుల క్రితమే భారతీయ జనతా పార్టీలో జాయిన్ అయి పెద్దపల్లి లోకసభ సీటు బిజెపి లోపకారి ఒప్పందంతో పోటీలో ఉండాలని అత్యాశతో బరిలో ఉన్నాడు.భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ప్రధానమంత్రి పదవి చేపట్టిన నరేంద్ర మోడీ భారత రాజ్యాంగాన్ని మారుస్తానని ప్రగాడా బాలు పలుకుకుంటూ దేశవ్యాప్తంగా ప్రజలకు మాయ మాటలు చెప్పుతూ నేనే ప్రధానమంత్రిని మళ్లీ గెలుస్తానని కల్లి బొల్లి కబుర్లతోని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా మూడోసారి 400 లోకసభ స్థానాలు వస్తాయని బింఖాలు పలుకుతున్నాడు, ఇప్పటికీ 18వ సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తప్ప మూడవసారి ఏ పార్టీ కూడా ప్రజలు పట్టం కట్టలేదు.ప్రజలు ఆలోచన చేసి బిజెపి మతోన్మాద పార్టీని బొంద పెడితేనే ప్రజాస్వామ్య విలువలు దక్కుతాయని. ప్రజలు అనుకుంటున్నారు. పెద్దపల్లి లోకసభ స్థానము నుండి ఉన్నత ఉద్యోగాలు వదులుకొని ప్రజాసేవే పరమావధిగా అంకితభావంతో పేద ప్రజల కోసం సేవ చేయుటకు ముందుకు వచ్చిన యువకుడే కాకా మనవడు గడ్డం వంశీ. ఎల్లవేళలా మనకు అందుబాటులో ఉండే వ్యక్తిని వదులుకుంటే అన్ని విధాల ప్రజలే నష్టపోతారు. గోమాస శ్రీనివాసు అనే వ్యక్తి ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి కాదు. ఈయన మహారాష్ట్రలో స్థిరపడి బొగ్గు వ్యాపారం చేసుకుంటూ ప్రజలను నమ్మించడానికి తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడు. మరి ఇటువంటి అభ్యర్థికి ఓటు వేస్తే ఎవరికి నష్టం వాటిల్లుతుందో ఒకసారి ప్రజలు ఆలోచన చేయాలి.గోమాస శ్రీనివాస్ అనే బిజెపి అభ్యర్థి మహారాష్ట్రలో స్థిరపడి తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేయాలనుకుంటే పెద్ద పెల్లి లోకసభలోని ప్రజలు ఎంత మాత్రం అమాయకులు కాదు. పెద్ద పెల్లి లోకసభ స్థానం నుండి బి ఆర్ఎస్ పార్టీ నుండి పెద్ద పెల్లి లోకసభ బరిలో ఉన్న అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆరుసార్లు ప్రజలు అవకాశం ఇచ్చి గెలిపించిన ఏమాత్రం సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవ చేయలేదు. ఇకనుండి అయినా ఇటువంటి నాయకులను నమ్మి ఓటరు మహాశయులు మోసపోవద్దని ప్రజలందరూ ముక్తకంఠంతో ఆలోచన చేయాలని. యువకుడైన గడ్డం వంశీ పెద్ద పెల్లి లోకసభ ప్రజలకు పిలుపునిచ్చారు.

## యాదాద్రిలో కొనసాగుతున్న వసంత నవరాత్రోత్సవాలు




**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదాద్రికి అనుబంధంగాఉన్న శ్రీపర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీసీతారామచంద్రస్వామి వసంత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొన సాగుతున్నాయి. 7వరోజు సోమవారం శివాలయంలో నిత్యారాధనలు, అన%శీ%త్రం శ్రీసీతారామ హనుమత్ మూలమంత్ర జపాలు జరిపారు. అనంతరం దశ శాంతి పంచసూక్త పారాయ ణాలతో అభిషేకం చేశారు. అలాగే శ్రీసీతారామ హనుమత్ మూర్తులకు అష్టోత్తర శతనామార్చనలు, ఆధ్యాత్మిక రామాయణ పారాయణం, సహస్రనామార్చనలు,సుమారు గంట పాటు యాగశాలలో వేద పండితులు, అర్చకులుజరిపారు తదుపరి నివేధన, నీరాజన, మంత్ర పుష్ప వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త నర్సింహమూర్తి పాల్గొన్నారు.

## స్వామి వారి మెట్ల మార్గం పరిశీలించిన ఆలయ ఈవో



**యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్)** యాదాద్రి ఆలయంలో దశలవారీగా చర్యలు, ఆలయ ఈవో భాస్కర్ రావు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి భక్తులకు కావాల్సిన వివిధ సౌకర్యాలు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆలయ అధికార యంత్రాంగం,యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి మెట్ల ద్వారా నడుచుకుంటూ యాదాద్రి ఆలయ ఈవో భాస్కరరావు కొండ క్రిందికి చేరుకున్నారు..భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతిరోజు మెట్ల మార్గంలో శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగానికి ఆదేశించారు.

## యాదగిరిగుట్టలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమవారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రచార నిర్వహించారు.ఈ ప్రచారంలో భాగంగా ఓ హోటల్లో పూరీలు వేస్తూ వినూత్నంగా ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకు ఓటు వేయాలని ఓటును అభ్యర్థించారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లేష్ యాదవ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితం కంటోన్మెంట్ ప్రజలకు అంకితం నివేదిత

- సియస్టీలో మూడున్నర దశాబ్దాల పాటు సేవలందించిన దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న
- తండ్రిని, చెల్లిని కోల్పోయిన నివేదితకు అండగా ఉండాలి బిఆర్ఎస్ ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి
- కంటోన్మెంట్ లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం
- బిఆర్ఎస్ నాయకులు ఇంటిముందు వాచ్ మెన్ డ్యూటీ చూస్తున్న కాంగ్రెస్ నాయకులు
- డోర్ టూ డోర్ ప్రొగ్రాంలో ప్రజలు సాయన్న కూతురు నివేదితను ఆదరిస్తున్నారు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో వెడెక్కిన రాజకీయం.గత మూడు నెలల క్రితం కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం అందరికి తెలిసిందే.ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికలఅధికారి ఉప ఎన్నికకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.వెంటేనే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న సినియర్ నాయకులు జింపింగ్ జపాన్లు పార్టీలను మారుతూ వారి రాజకీయ భవిష్యత్తును ఎత్తుకుంటున్నారు.2023 లోబిజెపి బలపరిచిన అభ్యర్థి శ్రీ గణేశ్, బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత చేతిలో ఓటమి చవిచూశారు.అదిగాక ఆయనకంటోన్మెంట్ ఎన్నికలు వచ్చినాపార్టీలు మారడం, వెనువెంటనేకాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఇలాంటి వారిని కంటోన్మెంట్ ప్రాంతం ప్రజలు నమ్మరు, వారికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని కంటోన్మెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.అలాగే కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కాయమని శ్రీధర్ రెడ్డితెలిపారు .కంటోన్మెంట్ ,మే 13 కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో సాయన్న వారసత్వాన్ని నిలబెట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని బీఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజికవర్గం మర్రి రాజశేఖర్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. 35 ఏళ్లుగా ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు.ఆయన చేసిన సేవలను ప్రజల్లోకి వెళ్లితే వారే చెప్పుతున్నారని వివరించారు. ఒక దళిత నేతకు నాయకుడి పై ఇంత ప్రేమ చూపండం సంతోషంగా ఉందని వివరించారు.కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో సాయన్న కూతురునివేదిత,మాల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మారెడ్డి ఇరువురు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన తనకు స్థానిక నియోజిక వర్గంలో పలుప్రాంతాల్లో పర్యటించగా సాయన్నకుటుంబానికి ప్రజలు మద్దతు పలికారని స్పష్టం చేశారు.నియోజిక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి లేకపోగా బీజేపీ పార్టీ నుంచి శ్రీగణేష్ ను తీసుకువచ్చారని ఎద్దేవ చేశారు.ఇకు బీజేపీ పార్టీ అభ్యర్థిని ప్రకటించడంలో తిమకమలోఉందన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే పరిస్థితి లేదని,బీజేపీకి నైతిక అర్హత లేదని దుమ్మెత్తిపోశారు.కేంద్రంలో ఉన్న బీజేపీ కంటోన్మెంట్ అభివృద్ధి కోసం నయా పైసా ఖర్చు చేయలేదని, సర్వీస్ చార్జీలు ఏడు వందల కోట్ల రూపాయలు నిధులు ఇవ్వలేదు ఆరోపించారు. తెరమీదికి సాయన్న సెంటిమెంట్: రూపాయి అవినీతి చేయని నేత సాయన్న అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.వారి కుటుంబానికి అండగా ఉండాలిని కోరారు.సాయన్నకు ఎదురుగా నిలిచే అభ్యర్థి నియోజికవర్గంలో లేరుని పేర్కొన్నారు.నియోజికవర్గ ఎమ్మెల్యేగా సాయన్న 30 ఏళ్ళు సేవా చేశారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సాయన్న కుటుంబానకి సొంత ఇల్లు కూడా లేదని, కుటంబంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పాయని గుర్తు చేశారు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవా చేసి తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు.నియోజకవర్గంలో అయన పేరు వినిపిస్తుందని,తండ్రి లేని కుటుంబం అదికాగా ఇద్దరు ఆడబిడ్డలు ఉన్నారని గుర్తు చేశారు.నివేదిత గెలుపుకోసం సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి, మర్రి అమరేందర్ రెడ్డి,రామకృష్ణ, బీఎన్ శ్రీనివాస్, ప్రతాప్ వంటి నేతలను కలిసి మద్దతు కోరుతామని స్పష్టం చేశారు.

సాయన్న వారసత్వాన్ని నిలబెడతాం,ఉపఎన్నికలు రావడం బాధాకరని బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత తెలిపారు. నియోజికవర్గంలో సాయన్న రాజకీయ వారసత్వాన్ని నిలబెడతాని స్పష్టం చేశారు.ఉపఎన్నికల్లో తనకు అవకాశం కల్పించిన బిఆర్ఎస్ చీఫ్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోసికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుమాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యులు అనిత ప్రభాకర్, పాండు యాదవ్, లోక్ నాథ్, పెద్దల నర్సింహ్మా, విజయ్, శ్రీధర్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# “2 జాతీయ పార్టీలకు బుద్ధి చెబుతాం మందకృష్ణ

- చట్టసభల్లో నో ఎంట్రీ అంటూ నామినేటెడ్ కి సై అంటున్న
- సిఎం రేవంత్ రెడ్డికి రేపటి ఎన్నికల్లో బుద్ధి చెబుతాం మందకృష్ణ.
- సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిగ సామాజికానికి న్యాయం చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరుతా మందకృష్ణ.
- జాతి మహనీయుల జయంతులు,వర్ధంతులకు పూలమాల వేసి నివాళులు అర్పించి. మూడు రోజులు అయినా విగ్రహాల మేడలో పూలమాలలు జిహెచ్ఎంసి అధికారులు తీయకపోవడం తప్పు బట్టారు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ.



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న “లీ రాయల్ ప్యాలెస్”సామాజిక భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ.ఆయన మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని చెబుతూనే మాదిగలకు నామినేటెడ్ పదవులకు పరిమితం చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందనిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు.ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నామని చెబుతూ ఎంపి,కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిగలకు అన్యాయం చేశారని ఆరోపించారు.ఓటు రూపంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెబుతామని మాదిగ పల్లెల్లో తిరగనీయమని హెచ్చరించారు.తెలంగాణలో 15 మంది ఎం పి లు గెలుస్తామని కాంగ్రెస్ అగ్ర నాయకులు మాట్లాడ్డం చూస్తుంటే కాంగ్రెస్ నాయకులు భ్రమలో ఉన్నట్లు తెలుస్తుందన్నారు.ఎస్సి వర్గీకరణకు వ్యతిరేక శక్తులను కాంగ్రెస్ పెద్దపీట వేస్తుందని అన్నారు.కాంగ్రెస్పార్లమెంటులో మాదిగలకు సరైన ప్రాధాన్యం కల్పించలేదని అన్నారు.

వివక్షత గురించి మాట్లాడే సిఎం రేవంత్ రెడ్డి మాదిగల పట్ల వివక్ష వైఖరి చూపడం బాధాకరమని మాదిగలకు అవమానం చేస్తున్నారని అన్నారు.అలాగే హైదరాబాద్ నగరంలో మహనీయుల జయంతులు వర్ధంతులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తర్వాత వాటిని తొలగించకుండా రోజులు గడుస్తున్న అలాగే ఉండడం బాధాకరమని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.

ఈ విషయం పై ప్రభుత్వ ప్రిన్సిపల్సెక్రటరీ, సంబంధింత మున్సిపల్ శాఖ మంత్రి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ కి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇఓకికూడా లేఖ రాస్తున్నట్టు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇంచార్జ్ ఇటుక కిషన్ మాదిగ, అజీత్, శ్రీకాంత్, సునీల్, మధు, మధుకర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# 17న తుగ్గలి సీతారాముల కళ్యాణ రథోత్సవ వేడుకలు

**తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి లో శ్రీరామనవమిని పురస్కరించుకొని 17వ తేదీన బుధవారం రోజున శ్రీ సీతారాముల కళ్యాణం మరియు రథోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు,ప్రజలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సీతారాముల కళ్యాణం మరియు రథోత్సవానికి సంబంధించి ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఏర్పాట్లలో భాగంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ 16వ తేది మంగళవారం రోజున శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు నవగ్రహ పూజ,రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తారని వారు తెలియజేశారు.17వ తేదీ బుధవారం రోజున ఉదయం 9 గంటలకు ప్రతాపరెడ్డి ఇంటి నుండి తీసుకొని వచ్చిన కలశస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి,మధ్యాహ్నం 11:30 గంటలకు తుగ్గలి నాగేంద్ర దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు.అనంతరం సాయంకాలం 3 గంటలకు వీఆర్వో కిష్టారెడ్డి ఇంటి నుండి కుంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, సాయంకాలం 5 గంటలకు గ్రామ పెద్దల మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల రథోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు.శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తుల కొరకు బెస్త సంఘం వారిచే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.కావున శ్రీ సీతారాముల కల్యాణ రథోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిఆశీస్సులుపొంది కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు.

# కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులుగా నియమితమైన పాలకుర్తి తిక్కా రెడ్డి

**మంత్రాలయం** కర్నూల్ పార్లమెంట్ పరిధిలో 7 నియోజకవర్గ ఎమ్మెల్యేలు, 1 ఎంపీ సీటు గెలిపించే బాధ్యత పాలకుర్తి తిక్కా రెడ్డి గారిదేమంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి కార్యకర్తలు మరియు బీసీలు అంత ఐకమత్యంతో కలిసి దృఢ సంకల్పంతో పని చేయాలని,

ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి గారికి అహంకార మదం ఉంది కావున మార్పు జరగాలంటే ఆ మదాన్ని తగ్గించాలంటే బీసీలంతా కలిసి బాలనాగిరెడ్డి గారిని గద్దె దించాలని అవసరమైతే వైఎస్ఆర్సిపి పార్టీ వాళ్ళను ఆహ్వానించి కలుపుకొని మరింతగా పనిచేసి తెలుగుదేశం పార్టీని జెండా ఎగురవేసి అధికారంలోకి తీసుకువస్తామని, అని అన్నారు మరియు పాలకుర్తి తిక్కారెడ్డి ఔ. రాఘవేంద్ర రెడ్డి ఇద్దరు కలిస్తే అగ్గి అవుతుందని, మంత్రాలయం నియోజకవర్గం ఒక ఊపు ఊపుతామని మంత్రాలయం నియోజకవర్గనీ ఎమ్మెల్యే అభ్యర్థి ఔ. రాఘవేంద్ర రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత పాలకుర్తి తిక్కారెడ్డి గారిదే అని తెలియజేశారు, అలాగే ఈరోజు నుంచే మంత్రాలయం నియోజకవర్గం లో ఆట మొదలవుతుందని తిక్కా రెడ్డి గారు మరియు రాఘవేంద్ర రెడ్డి గారు ఇద్దరు కలిసి సూపర్ సిక్స్ తో ప్రజల దగ్గరకు వెళ్లి విజయం సాధిస్తామని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, మరియు ప్రతి ఒక్కరు అన్నదమ్ముల కలిసి పోరాడి తెలుగుదేశం పార్టీ జెండా ఎదురువేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి ఔ.రాఘవేంద్ర రెడ్డి అన్నారు

# ఏప్రిల్ 16న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

## - ఏప్రిల్ 17, 18వ తేదీల్లో కవి సమ్మేళనం




**బద్వేలు** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఏప్రిల్ 16న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు.

**కవి సమ్మేళనం :**

శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం, శ్రీ పోతన జయంతిని పురస్కరించుకుని టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 17, 18వ తేదీల్లో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు కవి సమ్మేళనం నిర్వహించనున్నారు.

# సంవత్సరాంతానికి బంగారం ధర రూ. 82 వేల మార్కును దాటే అవకాశం

**హైదరాబాద్ :** నగరంలోనూ, దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ బంగారం ధర పెరుగుతోంది. మధ్య ప్రాచ్యంలో జియోపొలిటికల్ టెన్షన్ కారణంగా గత కొన్ని వారాలుగా బంగారం ధర పెరుగుతూ పోతోంది.

ప్రస్తుతం నగరంలో బంగారం ధర 10 గ్రాముల 22 క్యారట్లు రూ. 67050గాను, 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 73150 గాను ట్రేడవుతోంది.గోల్డ్ మన్ సాక్స్ అంచనా నిజమైతే, సంవత్సరాంతానికి హైదరాబాద్ లో 10 గ్రాముల 22 క్యారెట్ ల బంగారం ధర రూ. 75 వేలు, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ. 82 వేల మార్కును దాటే అవకాశం ఉంది.

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

## - 04 గ్రాములు బంగారం, రూ.15 వేలు చోరీ

**కోరుట్ల :** పట్టణంలోని మినీ ట్యాంక్ వద్ద గల కాలనీలో ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 04 గ్రాముల బంగారం తోపాటు 15 వేల రూపాయలు నగదు అపహరించిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది.. ఎస్సై ఈ. కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుండోజి గంగాధర్ తోపాటు ఆయన కుటుంబ సభ్యులు ఓ శుభకార్యానికి ఊరెళ్ళారు.. అయితే సోమవారం తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం తెరిచి ఇంట్లో ఉన్న వస్తువులు చిందర వందరగా ఉండడంతో దొంగతనం జరిగినట్లు కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు..ఇంట్లో దాచి ఉన్న 04 గ్రాముల బంగారం, రూపాయలు 15 వేల నగదు చోరీ అయినట్లు భాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

# రైతులు కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించాలి

## - అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**జయశంకర్ భూపాలపల్లి,** యాసంగి ధాన్యం కనీస మద్దతు ధరకు విక్రయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. సోమవారం మలహర్ మండలంలోని వల్లెం కుంట, మల్లారం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈంఖి నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు దాన్యం విక్రయించొద్దని సూచించారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకు ప జిల్లా వ్యాప్తంగా 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2183 రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దుతు దరకంటే తక్కువకు దళారులు ఎవరైనా కొలుగోలు చేస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ధాన్యం విక్రయాలపై సలహాలు, సూచనలు కొరకు పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, రైతులు ఫోన్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటలకు వరకు కంట్రోల్ రూము కు కాల్ చేయడానికి అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కొనుగొలులో ఉన్న ఇబ్బందులను, మార్కెట్ ధరను దృష్టిలో ఉంచుకుని రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా తీసుకురావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం విక్రయాలకు వచ్చునపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

# ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి విజయం తథ్యం...

## - మేమంతా శిల్పా రవి రెడ్డి విజయానికి సిద్ధం...

బాలాజీ కాంప్లెక్స్ ములన్ పేట నందు 12వ ఇంచార్జ్ గోపాల్ రెడ్డి కౌన్సిలర్ మజీద్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మరియు ఓఒఅ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా,ఎన్నికల ప్రచారం నిర్వహించారు వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు ప్రజలతో మమేకమై చేసిన అభివృద్ధిని అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మంచి చేసిన వైయస్సార్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అర్హులైన ప్రతి గడపకు అందించి పూర్తి చేశామని మరిన్ని పథకాలు అందించడానికి మేము సిద్ధం వైయస్సార్ ప్రభుత్వాన్ని గెలిపించడానికి మీరంతా సిద్ధం కావాలి అన్నారు నంద్యాలలో శాశ్వతంగా ఉండే అభివృద్ధి పనులను చేశాం కాబట్టే మరోసారి మమ్మల్ని ఆశీర్వదించాలని అడుగుతున్నామన్నారు తెలుగుదేశం పార్టి అబద్దాలతో కూరుకుపోయిన పార్టీ అని ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరనీ మంచి చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రతి సంక్షేమ పథకం గడప వద్దకే వస్తుందన్నారు నంద్యాలలో వైసిపి అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి పోటీ చేస్తున్నారని వారికి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను కోరారుఈ కార్యక్రమంలో,డా.రవికృష్ణ, డా,రాకేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,చింత సుదర్శన్ రెడ్డి,బిందెల సుదర్శన్,రామలింగారెడ్డి,పడకండ్ల సుబ్రమణ్యం,సలాం ముల్లా,దల్ మిల్ అమీర్,బెస్తసంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, నెరవాటి సత్యనారాయణ,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గంగి శెట్టి శ్రీధర్,నంది ప్రింటింగ్ సుదర్శన్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి,డా.నిరంజన్ రెడ్డి,డాక్టర్స్ వింగ్ బఎట రఫీ,జీజూబజూటఇ శ్రీ డైరెక్టర్ శశికళ రెడ్డి,గంగుల జనార్ధన్ రెడ్డి,అడ్డగల్ల మల్లికార్జున్,కంభం శ్రీనివాస్, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు,బింగుమల్ల శ్యాంసుందర్ , రత్నబాబు,శహన్ షా,దుద్యల సురేష్,సుబరమయ్యా, నిరవటి రవికుమార్ ఆంధ్ర మెడికల్ రమేష్, కత్తి శంకర్, విజయ్, మక్బూల్, ఆసిఫ్ ,అమీర్, పాన్ షావలి ,మబ్బులు హుస్సేన్,రాజా,అజిల్,కాజా,సురేష్,సేక్ష, అక్బర్,సలీమ్, మరియు వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# తుగ్గలిలో నీటి సమస్యను పరిష్కరించండి

## - ఎంపీడీవో కి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు.



**తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలిలో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాముల ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి, నెట్టికల్లు,రామాంజనేయులు,నాగరాజు, ఆంజనేయులు,చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే ఆ సమస్యలు పరిష్కరించందని వారు ఎంపీడీవోని కోరారు.

అదేవిధంగా గొర్రెలకు, మేకలకు తదితర మూగజీవాలకు సరైన త్రాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నాయని, శ్రీపశువుల కొరకు ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటిని అందించాలన్నారు.నీటీ కోసం దూర ప్రాంతాల నుండి ఎడ్ల బండ్ల ద్వారా,మోటార్ సైకిల్ ద్వారా నీటీని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ ఏర్పడిందని వారు ఆందోళన వెలుబుచ్చారు. కావున అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు,రాజా శిఖామని, యేసయ్య,గోపాల్,ఫణి,వీరాంజనేయులు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వైసీపీ

**విజయవాడ :** సీఎం జగన్ పై రాయి దాడి ఘటనకు సంబంధించి వైసీపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. వెలగపూడి సచివాలయంలో ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయానికి వెళ్లిన వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, మల్లాది విష్ణు, మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు ఇతర నేతలు ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా సీఈసీతో.. వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, మల్లాది విష్ణు సహా ఇతర నేతలు భేటీ అయ్యారు. సీఎం దాడిపై వెనుక కుట్ర కోణం ఉందని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను ఈసీకి అందించారు. అనంతరం సజ్జల మీడియాతో మాట్లాడారు. 'సీఎం జగన్ పై రాయి దాడి ఘటనలో ఆయన ఎడమ కన్నుకు గాయమైంది. ఈ ఘటనను ప్రధాని మోదీ సహా.. రాజకీయాలకు అతీతంగా పలు రాష్ట్రాల నేతలు ఖండించారు. విపక్ష నేతలు దారుణంగా ప్రవర్తిస్తున్నారు. జగన్ పై దాడి ఘటనపై టీడీపీ నేతల వ్యాఖ్యలు హేయం. ఈ దాడి పథకం ప్రకారమే జరిగినట్లు స్పష్టం అవుతోంది. పదునైన వస్తువు జగన్ కంటిపై తగిలి పక్కనే ఉన్న మాజీ మంత్రి వెల్లంపల్లి కంటికి తగిలింది. కొంచెం ఉంటే వెల్లంపల్లి కన్ను పోయుండేది. ఏదైనా ఎయిర్ గన్ నుంచి షూట్ చేసినట్లు తెలుస్తోంది.' అని సజ్జల తెలిపారు. ఈ అంశాలన్నింటినీ ఈసీ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు.మరోవైపు, సీఎం జగన్ పై దాడి ఘటనకు సంబంధించి ఇప్పటికే పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేయగా.. దీనిపై విచారణ కోసం సీపీ కాంతి రాణా సిట్ ఏర్పాటు చేశారు. ఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 20 మంది సభ్యులతో 6 ప్రత్యేక బృందాలు విచారణ చేస్తుండగా.. ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం వారి నుంచి వివరాలు సేకరించనుంది. ఇప్పటికే, ఈ ఘటనకు సంబంధించి సీపీ ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించారు. స్కూల్, టెంపుల్ మధ్య బహిరంగ ప్రాంతం నుంచి రాయితో దాడి జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు.

అటు, ఈ ఘటనపై కేంద్ర ఎన్నికల సంఘం ఆరా తీసింది. పూర్తి వివరాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఎన్నికల సమయంలో రాజకీయ హింస పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. ఇటీవల చిలకలూరిపేటలోని ప్రధాని సభ, ఇప్పుడు సీఎం రోడ్ షోలో భద్రతా వైఫల్యంపై ప్రశ్నలు సంధించింది. అప్పుడు ప్రధాని సభలో భద్రతా వైఫల్యంపైనా ఆగ్రహం వ్యక్తం చేసిన సీఈసీ.. ఇప్పటికే ఐజీ, ఎస్పీలపై బదిలీ వేటు వేసింది. తాజాగా, సీఎం జగన్ రోడ్ షోలో జరిగిన ఘటనపైనా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.అటు, సీఎం జగన్ పై రాయి దాడి ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి భద్రతపై నిఘా విభాగం అప్రమత్తమైంది.

గుత్తిలో జగన్ కాన్వాయ్ పై చెప్పులు.. ఇప్పుడు రాళ్లు విసరడంతో హైఅలర్ట్ ప్రకటించింది. సభల్లో ర్యాంప్ వాక్ చెయ్యొద్దని జగన్ కు భద్రతాపరమైన సూచనలు చేసింది. జగన్ బస్సు పరిసరాల్లోకి అనుమతిపై సైతం ఆంక్షలు విధించనున్నారు. 'జగన్ కు, జనానికి మధ్య బారికేడ్లు ఉండాలి. క్రేన్లు, ఆర్చులు, భారీ గజమాలలు తగ్గించాలి. జగన్ బస్సుకు వంద మీటర్ల పరిధిలో జన ప్రవేశం నిషిద్ధం విధించాలి. మరీ అవసరమైతేనే జగన్ బస్సుకు దగ్గరగా నేతలు, కార్యకర్తలను అనుమతించాలి.' అని భద్రతా సిబ్బందికి కీలక సూచనలు ఇచ్చింది. వీలైనంత వరకూ బస్ లో కూర్చునే రోడ్ షోలు నిర్వహించాలని సీఎం జగన్ కు నిఘా వర్గాలు విజ్ఞప్తి చేశాయి.

# డబుల్ డిజిట్ గ్యారంటీ..

**హైదరాబాద్ :** సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఎన్డీయే కూటమి దేశంలో 400 సీట్లు గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ సీట్లు గెలుస్తామని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి లీడర్ లేదని, ఆ పార్టీకి ఓటు వేయడం వృధా అన్నారు. బీఆర్‌ఎస్ ఒక్క సీటు కూడా గెలిచే పరిస్థితి లేదని, ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే మురికిలో వేసినట్టే అన్నారు. ఃఖీ, కాంగ్రెస్ పార్టీలు వచ్చిన సచ్చిన పోయేదేం లేదన్నారు. నేటి నుంచి దేశ వ్యాప్తంగా ఇంటింటికి బీజేపీ ప్రచారం స్టార్ట్ చేశామని తెలిపారు. అందరికంటే ముందే అభ్యర్థులను ప్రకటించాం.. ప్రచారాన్ని స్టార్ట్ చేశామన్నారు. దేశ వ్యాప్తంగా ఎక్కడ చూసిన మోడీ నినాదాలే వినిపిస్తున్నాయని అన్నారు.సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ రాష్ట్రాధ్యక్షుడైన కిషన్ రెడ్డి బీజేపీ అభ్యర్థిగా మళ్లీ పోటీ చేస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నుంచి దానం నాగేందర్, బీఆర్ఎస్ నుంచి పద్మారావు గౌడ్ బరిలో ఉన్నారు

# వ్యాన్ దగ్ధం

**మండపేట** మండపేట మండలం ఇప్పనపాడు గ్రామంలో అగ్నిప్రమాదం జరిగి వ్యాన్ దగ్నమై భారీ ఆస్తి నష్టం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ద్వారపూడి నుండి ఇప్పనపాడు సతి ఆరంజ్యోతి రైస్ మిల్ ఎదురుగా ఉన్న ఏరోఫ్లెక్స్ పరుపుల గోడౌన్ లోకి రీబాండెడ్ పరుపుల మెటీరియల్ను తీసుకుని వెళుతుండగా పైన ఉన్నటువంటి కరెంటు వైర్లు తగలడంతో నిప్పు అంటుకుంది. దీనిని గమనించిన అక్కడ కార్మికులు వ్యాన్ డ్రైవర్ కి చెప్పడంతో హుటాహుటిన ద్వారపూడి వైపు ఖాళీ స్థలంలోకి తీసుకు వెళ్లే ప్రయత్నం చేశాడు. అప్పటికే మంటలు వేగంగా చేలరేగడంతో రోడ్డుపైనే వ్యాన్ నిలిపేసారని తెలిపారు. సంఘటన స్థలానికి మండపేట అగ్నిమాపక సిబ్బంది అనపర్తి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. అయితే ఈ అగ్నిప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టం సుమారు 20 లక్షల వరకు ఉంటుందని అంచనా, ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో కొంత సమయం ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది.

# ప్రేమ పేరుతో బ్లాక్ మెయిల్

## - పోలీసుల అదుపులో నిందితుడు



**చిత్తూరు** చిత్తూరు జిల్లా పలమనేరు లో ఇంజనీరింగ్ విద్యార్థిని ప్రేమ పేరుతో బ్లాక్ మెయిల్ చేసి బెదిరించి ఆమె బాత్ రూం వీడియోలు తీసి ఆమె పై రేప్ చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసారు. గంగవరం మండలంకు చెందిన విద్యార్థి గంగవరం మండలం లోని ఒక ప్రవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఖవఞ 2 ఎవజీతీ చదువుతున్నది. అమే ను 6 నెలల క్రితం బైరెడ్డిపల్లి మండలానికి చెందిన అజయ్ కుమార్ అనే అతను బెంగుళూర్ లో ప్రవేట్ జాబ్ చేస్తు అతనికి పరిచయం ఉన్న ఫ్రెండ్ ద్వారా గంగవరం మండలంకు చెందినా విద్యార్థి నిని వేదించి చాటింగ్ చేస్తూ ఆ చాటింగ్ లను అందరికీ చూపిస్తానని బ్లాక్ మెయిల్ చేసి ముల్బాగల్ లో లాడ్జి రూం కి తీసుకెళ్ళి అక్కడ అమ్మాయికి తెలియకుండా అమే యొక్క వీడియోలు తీసిన అజయ్ . అయితే ఆ అమ్మాయికి నెల క్రితం వేరే అబ్బాయితో ఎంగేజ్మెంట్ కుదిరింది. అది తెలుసుకొని అబ్బాయి అమ్మాయి పరువు తీయాలని ఆమె అసభ్యకరమైన వీడియోలు వాట్స్ అప్ లో అమ్మాయికి వారి బందువులకు పోస్ట్ చేయడం తో ఆమె అవమానం తో ఆత్మహత్య చేసుకొనుటకు ప్రయత్నించగా అమ్మాయి అన్న ఆమెను ధైర్యం చెప్పి అతనిపై స్థానిక పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు అతనిని అరెస్ట్ చేసి పలమనేరు కోర్టులో అతనికి 15 రోజుల రిమాండ్ విధించారు

# ప్రేమ పేరుతో బ్లాక్ మెయిల్

## - పోలీసుల అదుపులో నిందితుడు

**చిత్తూరు** చిత్తూరు జిల్లా పలమనేరు లో ఇంజనీరింగ్ విద్యార్థిని ప్రేమ పేరుతో బ్లాక్ మెయిల్ చేసి బెదిరించి ఆమె బాత్ రూం వీడియోలు తీసి ఆమె పై రేప్ చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసారు. గంగవరం మండలంకు చెందిన విద్యార్థి గంగవరం మండలం లోని ఒక ప్రవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఖవఞ 2 ఎవజీతీ చదువుతున్నది. అమే ను 6 నెలల క్రితం బైరెడ్డిపల్లి మండలానికి చెందిన అజయ్ కుమార్ అనే అతను బెంగుళూర్ లో ప్రవేట్ జాబ్ చేస్తు అతనికి పరిచయం ఉన్న ఫ్రెండ్ ద్వారా పరిచయం లయ్యాడు. చాటింగ్ చేస్తూ ఆ చాటింగ్ లను రికార్డు చేసాడు. ముల్బాగల్ లో లాడ్జి రూం కి తీసుకెళ్ళి అక్కడ అమ్మాయికి తెలియకుండా ఆమె వీడియోలు తీసాడు. అమ్మాయికి నెల క్రితం వేరే అబ్బాయితో ఎంగేజ్మెంట్ కుదిరింది. అది తెలుసుకొని అబ్బాయి అమ్మాయి పరువు తీయాలని ఆమె అసభ్యకరమైన వీడియోలు వాట్స్ అప్ లో అమ్మాయికి వారి బంధువులకు పోస్ట్ చేయడం తో బాధితురాలు అవమానం తో ఆత్మహత్యాయత్నం రేసింది. విషయం తెలుసుకున్న ఆమె అన్న ఆమెకు ధైర్యం చెప్పి స్థానిక పోలీసులకు పిర్యాదు చేయించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు అతనిని అరెస్ట్ చేసి పలమనేరు కోర్టులో అతనికి 15 రోజుల రిమాండ్ విధించారు

# ప్రచారంలో ముందంజలో టీడీపీ

**శ్రీశైలం** శ్రీశైలం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు కోలుకోలేని ఎదురు దెబ్బలు తగులుతున్నాయి, శ్రీశైలం నియోజకవర్గం శ్రీశైలం మండలంలో సూపర్ సిక్షర్ మాదిరిగా టిడిపి ప్రజల్లోకి దూసుకుపోతుంది గత మూడు రోజులుగా శ్రీశైలం మండలంలో వందలాది మంది వైసిపి పార్టీని వీడి టీడిపికి వలసల పర్వం కొనసాగుతుంది. శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. శ్రీశైలం మండలం సున్నిపెంటలోని వైసిపి ముఖ్య నేతలు తమ కార్యకర్తలతో భారీ ర్యాలీలు నిర్వహించి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. సున్నిపెంటలోని వైసిపి సీనియర్ నాయకుడు తనయుడు ఆసాది ప్రవీణ్ తేజ ఆద్వర్యంలో సుమారు వంద కుటుంబాలు టీడిపిలో చేరారు రాత్రి పది గంటల వరకు పార్టీలోకి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి పార్టీ కండువాలు ఆహ్వానం పలుకుతూనే ఉన్నారు.ఒక్కరోజే శ్రీశైలం మండలం సున్నిపెంటలో సుమారు నాలుగు వందలమంది వైసిపి కార్యకర్తలు ఆ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలొ చేరడం ప్రభంజనంలా పసుపు జండాలతో కొత్త రూపం దాల్చుకుంది శ్రీశైలం నియోజకవర్గంలో అభివృద్ధి పదం వైపు నడిపిస్తానని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి స్దానికులకు హామి ఇచ్చారు.శ్రీశైలం మండలాన్ని పూర్తి స్దాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పడంతో ప్రజలు కేరింతలతో హోరెత్తించారు గత మూడు రోజులుగా శ్రీశైలం మండలంలో వైసిపి నుంచి టిడిపిలోకి వలసల పర్వం కొనసాగుతుంది.

# కుప్పం మీదుగా బెంగళూర్ వెళ్ళే రైళ్లు ఆలస్యం



**చిత్తూరు** వాణీయంబాడి సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దాంతో కుప్పం మీదుగా బెంగళూరు వెళ్ళే పలు రైళు ళ ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎప్పుడు రైలు వస్తుందో తెలిదని రైల్వే శాఖ అధికారులు సమాచారం. తిరుపతి నుండి కుప్పం మీదుగా బెంగళూరు వెళ్ళే ఇంటర్సిటీ వానియంబాడిలో, చెన్నై నుండి కుప్పం మీదుగా బెంగళూరు వెళ్ళే లాల్బాగ్ రైలు వలతూర్ రైల్వే స్టేషన్ లో రైల్వే శాఖ ఆపేసారు. యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టారు. రైళ్లు ఆలస్యం కావడంతో కుప్పం రైల్వే స్టేషన్ లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు.



# 1,400 కిలోల బంగారం స్వాధీనం

## - తమిళనాడులో ఘటన

**చెన్నై** తమిళనాడు లోని కాంచీపురం జిల్లాలో భారీగా బంగారం స్వాధీనం చేసుకున్నారు. శ్రీ పెరుంబుదూర్-కుంద్ర త్తూర్ రహదారిలో ఫ్లయింగ్ స్క్వాడ్ శనివారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టింది. అటుగా వచ్చిన ప్రైవేటు సెక్యూరిటీ సంస్థకు చెందిన మినీ లారీ, మినీ కంటెయినర్ లారీలను సోదా చేశారు. ఓ లారీలో 1000 కిలోలు, మరో వాహనంలో 400 కిలోల బంగారం గుర్తించారు. స్వాధీనం చేసుకుని వివరాలు ఆరా తీశారు. బంగారాన్ని చెన్నై విమానాశ్రయం నుంచి శ్రీపెరుంబుదూర్ సమీప మన్నూర్లోని ఓ గోదాముకు తరలిస్తున్నట్లు తెలిసింది. 400 కిలోలకు ఆధారాలు ఉన్నాయని మిగిలినదానికి లేనట్లు తెలిసింది. అధికారులు చెన్నై విమానాశ్రయ కస్టమ్స్ అధికారులను సంప్రదించారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

**నిర్మల్** నిర్మల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు బిగ్ షాక్లు తలుగుతూనే ఉన్నాయి. నిన్నటి రోజు నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ తో పాటు పలువురు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయగా సోమవారం నిర్మల్ రూరల్ మండలంలో పలు గ్రామాలకు చెందిన 15 మంది మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామ అధ్యక్షులతో కలిపి సుమారు 70 మంది మూకుమ్మడిగా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. వీరి రాజీనామ పత్రాన్ని నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డికి అందజేశారు. వీరు త్వరలో డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు పేర్కొన్నారు.

# మృతుడు ఎగిరి కారుపై పడిన వైనం

## - వాహనంపై పడిన మృత దేహంతో 18కి.మీ దూరం ప్రయాణినీ



**అనంతపురం** వై. కొత్తపల్లి సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం దారుణ ఘటన జరిగింది. ఒక కారు డ్రైవర్ ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దాంతో బైకు మీదున్న వ్యక్తి కారుపై పడి మృతి చెందాడు. మృతదేహం కారు మీదే వుండిపోయింది.కారు డ్రైవర్ దాదాపు 18 కిమీ దూరం ప్రయాణించాడు. వివరాలు ఇలా వున్నాయి. కూడేరు మండలం చోళసముద్రం గ్రామానికి చెందిన జిన్నే ఎర్రిస్వామి(35) ట్రాక్టర్ మెకానిక్. వ్యక్తిగత పనులపై పి. సిద్దరాంపురం వెళ్లి ఆదివారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో తిరుగు ప్రయాణం అయ్యాడు. వై. కొత్తపల్లి సమీపంలోకి రాగానే కళ్యాణదుర్గం వైపు వెళుతున్న కారు.. ద్విచక్రవాహనాన్ని ఎదురుగా వెళ్లి ఢీకొట్టింది. దాంతో ఎర్రిస్వామి ఎగిరి కారుపైన పడిపోయాడు. గమనించని డ్రైవర్ వేగంగా కళ్యాణదుర్గం వైపు పయనం అయ్యాడు. బెళుగుప్ప మండలం హనిమిరెడ్డిపల్లి వద్ద కారుపై వ్యక్తి పడి ఉండటాన్ని వాహనదారులు గమనించి, అడ్డంగా వెళ్లి ఆపించారు. డ్రైవర్ కారును వదిలి పరార్ అయ్యాడు. కారు బెంగళూరుకు చెందినదిగా గుర్తించారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు.

# ఈ నెల 19న రాబోతున్న తెప్ప సముద్రం

బిగ్ బాస్ ఫేం అర్జున్ అంబటి హీరోగా, కిశోరి దాత్రక్ హీరోయిన్గా రవిశంకర్, చైతన్య రావు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'తెప్ప సముద్రం'. సతీష్ రాపోలు దర్శకత్వంలో బేబీ వైష్ణవి సమర్పణలో శ్రీమణి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై నీరుకంటి మంజులా రాఘవేందర్ గౌడ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని ఏప్రిల్ 19న ప్రేక్షకుల ముందు రాబోతుంది. చిత్ర ప్రమోషన్లో భాగంగా ట్రైలర్ లాంచ్, ప్రీరిలీజ్ ఈవెంట్ను చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించింది. సే ఫ్యాక్ట్ క్రియేషన్స్ పతాకంపై భాను చందర్, కిరణ్, చందన సిరి కృష్ణన్, చమ్మక్ చంద్ర, రేఖ నటీ నటులుగా వెంకట్ రామళ్ల దర్శకత్వంలో సాయి సిద్దార్థ రామళ్ల నిర్మించిన చిత్రం "రైఫిల్ ".అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్దమైన సందర్భంగా చిత్ర యూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేశారు.

# రామ్ చరణ్‌కు వేల్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్

అద్భుతమైన సినిమాలు చేస్తూ తనదైన ఇమేజ్ను సంపాదించుకున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కీర్తి కిరీటంలో మరో డైమండ్ చేరింది. చెన్నైకు చెందిన ప్రముఖ వేల్స్ యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ను అందించింది. వివిధ రంగాల్లో విశిష్ట వ్యక్తులను గుర్తించి వారికి గౌరవ డాక్టరేట్స్ ఇవ్వటంలో వేల్స్ యూనివర్సిటీ ప్రసిద్ధి చెందింది. ఈ ఏడాదికిగానూ ఎంటర్టైన్మెంట్ రంగంలో ఎంట్రప్రెన్యూర్గా రామ్ చరణ్ చేసిన సేవలకు వేల్స్ యూనిర్సిటీ 14వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయనకు గౌరవ డాక్టరేట్ను అందించింది.

# ఆత్మకూరులో వాసవి క్లబ్ సేవలు ప్రారంభం



**ఆత్మకూరు** నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ప్రైవేటు కల్యాణ మండపంలో వాసవి క్లబ్ ను నూతనంగా ప్రారంభించారు. ఆర్యవైశ్యుల్లో యూనిటీని తీసుకొని రావడం వాసవి క్లబ్ యొక్క ప్రధాన ఉద్దేశం అని వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ వీఎన్ నున్నా సంతోష్ కుమార్ తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో వాసవి క్లబ్ యూనిటీ ఆత్మకూరు క్లబ్ ను ఆ క్లబ్ యొక్క ఐ ఈ సి ఆఫీసర్ శబరిష్ గుప్తా, జిల్లా గవర్నర్ పేర్ల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అఫీషియల్స్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా ఆత్మకూరు ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గతంలో నిర్వహించిన వివిధ సేవా సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం వాసవి క్లబ్ యూనిటీ ఆత్మకూరు క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం చేత క్లబ్ అఫీషియల్స్ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ వీఎన్ నున్నా సంతోష్ కుమార్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా పేదలకు సేవ చేయడం, ఆర్యవైశ్యుల్లో యూనిటీని పెంపొందించడం అనేది ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ టు చైర్మన్ సాయిరాం, జోన్ చైర్మన్ సునీత, రీజియన్ సెక్రెటరీ హరిబాబు, ఆత్మకూరు వాసవి క్లబ్ జనరల్ సెక్రెటరీ మిట్టా సుధాకర్, ట్రెజరర్ డాక్టర్ మెంటా వెంకట సందీప్, వాసవి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి చేరికలు



**కర్నూలు** ఎమ్మిగనూరు మండల పరిధిలోని అడవుల గ్రామం టిడిపి పార్టీ లో పార్టి కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ గార్ల సమక్షంలో టిడిపి నాయకులు ఈడిగ (గౌడ్ )సంఘం జిల్లా కార్యదర్శి కడివేళ్ల ఉరుకుందుగౌడ్ తో పాటు సుదర్శన్ గౌడ్ , చిన్న రాముడు గౌడ్ , నరసప్ప గౌడ్ , బజ్జి గౌడ్ ,వీరేష్ గౌడ్, శ్రీనివాసులు గౌడ్,నరసయ్య గౌడ్,పెద్దయ్య గౌడ్, నరసింహులు గౌడ్,విజయేంద్ర గౌడ్,రవి గౌడ్,బుసి గౌడ్ నరసింహగౌడ్ శీనప్ప గౌడ్ అంజి గౌడ్ మలకన్న, వీరితోపాటు సు మారు 300 మంది పార్టీలో చేరడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైస్సార్ కాంగ్రెస్ పార్టీలో పార్టీలో చేరడం జరిగింది. వీరిని శ్రీమతి బుట్టా రేణుక, బుట్టా శివ నిలకంఠ గార్లు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# నాగలదిన్నెలో టిడిపి కార్యకర్తలు ప్రచారం

నియోజకవర్గ పరిధిలోని నందవరం మండలం గ్రామంలో యందు విస్తృతంగా పర్యటించి గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని అధికార వైసిపి పార్టీ 5 ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిన మోసాలన్ని ఒక్కొక్కటిగా వివరిస్తూ రాబోవు రోజులలో ఉమ్మడి టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత చేపట్టబోయే సూపర్ 6 పథకాలను గురించి ప్రజలకు వివరిస్తూ, సైకో పోవాలి అంటే మళ్లీ సైకిల్ రావాలని రాబోవు ఎన్నికలలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఉమ్మడి తెలుగదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా బి వి జయనాగేశ్వర రెడ్డి గారికి అలాగే కర్నూల్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి బస్తిపాటి కురువ నాగరాజు సైకిల్ గుర్తుకు అమూల్యమైన ఓటును వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్దించారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం...

## - ఆకలి తీర్చడమే సంకల్ప ఫౌండేషన్ ధ్యేయం



**కమాన్ పూర్** సామాజిక కార్యకర్త గాలపల్లి కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త నిత్య రక్తదాత ఆపదలో ఉండి రక్తం కావాలని అడిగితే ఎప్పుడైనా రక్తం అందించే మహానుభావుడు గాలపల్లి కుమార్ పుట్టినరోజు సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ ఆధ్వర్యంలో రోడ్డు పక్కన నివసించే అనాధలు మరియు భిక్షాటన చేసే వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది .ఈ సందర్భంగా తుమ్మ నిశాంత్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం ఆకలితో ఉన్నవారికి కడుపునిండా అన్నం పెట్టడమే అని అన్నారు కుమార్ తెలంగాణ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కడ రక్తం అవసరమని ఫోన్ చేస్తే రక్తం అందించే గొప్ప వ్యక్తి అందుకే మేము తన పుట్టినరోజు సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలో నిత్య అన్నదాన కార్యక్రమం భా గంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆషాడపు క్రాంతి కుమార్ కుర్మా ధీరజ్ పాల్గొన్నారు అన్నం పరబ్రహ్మ స్వరూపం ఆకలి ఉన్నవారికి అన్నం విలువ తెలుస్తుంది. అందుకొరకే అన్నార్తులకు ఆకలి అందించడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.

# రైతాంగానికి ఇచ్చిన హామీలను, ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

## - ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి



**బయ్యారం** మహబూబాబాద్ లో జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించిన మామిడాల బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ధాన్యానికి క్వింటాలుకు 500రూపాయలతో పాటు అన్ని రకాల వ్యవసాయ పంటలకు బోనస్ ఇస్తామని ప్రకటించిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత దాని ఊసే ఎత్తడం లేదని రైతు రుణమాఫీని అమలు చేయకుండా ఐదు సంవత్సరాల కాలం సాగదీసిందని, రెండు లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు దాని అమలుకు పూనుకోలేదని అన్నారు.దేశంలో కొనసాగుతున్న రైతువ్యతిరేక విధానాల వలన సేద్యం కుంటుపడే పరిస్థితి వచ్చిందని, వ్యవసాయ రంగానికి చేయూతనిచ్చి రైతాంగాన్ని ఆదుకోకపోతే దేశం ప్రమాదంలో పడుతుందని ఎన్నికలకు ముందు పాలక పార్టీలు వ్యవసాయ రంగానికి రైతాంగానికి, ఇచ్చిన హామీలను సైతం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా నమ్మకద్రోహానికి పాల్పడటం ఆనవాయితీగా మారిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వాల సహాయసహకారాలు లేకుండా వ్యవసాయంముందుకు సాగదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత నిచ్చి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు.

ఇప్పటికైనా రైతాంగానికి అప్పుల ఊబి నుంచి బయటపడడానికి రైతురుణ మాఫీ చట్టంచేయటంతోపాటు మద్దతు ధరను అందించడానికి పూనుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బోనస్సు రైతు రుణమాఫీ తో సహా ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని సమగ్ర వ్యవసాయ ప్రణాళికను రుణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# గత ప్రభుత్వ నేరాలు ఒక్కోటి బయటికి వస్తున్నాయి

**సూర్యాపేట** సూర్యాపేట లో భద్రాచలం ఎమ్మెల్యే , సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు మీడియాతో మాట్లాడారు. నాలుగు నెలలుగా గత ప్రభుత్వ పాపాలను వెలికి తీస్తున్నారు. పాత నేరాలన్ని ఒక్కోటి బయటకు వస్తున్నాయి. ఒక వైపు హామీల అమలు జరుపుతూనే , కేసీఆర్ పాపాల ప్రక్షాళన కాంగ్రెస్ చేస్తోంది. బీజేపీ ,కేసీఆర్ రైతు దీక్షలు చూసి సమాజం నవ్విపోతుంది. బీజేపీ గత పదేళ్ళుగా రైతులకు ఎం చేశారు చెప్పి కిషన్ రెడ్డి దీక్షలు చేయాలి. పదేళ్ళుగా బీజేపీ చేయనివి 4 నెలల్లో కాంగ్రెస్ చేయాలని ఎలా ప్రశ్నిస్తారు. పదేళ్ళు బీజేపీ , కేసీఆర్ రైతులను పట్టించుకోలేదు. నాలుగు నెలల్లో కాంగ్రెస్ కొంతైనా ప్రజలకు మేలు చేస్తుంది. ఎన్నికల కోడ్ వల్లే హామీల అమలు ఆలస్యం అవుతుంది. ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. సంక్షేమం పట్టించుకోకపోతే బీజేపీ , బీ ఆర్ ఎస్ కి వేసిన శిక్షే ప్రజలు కాంగ్రెస్ కి వేస్తారు. నాలుగు నెలల కాలానికే ఎందుకు బీజేపీ , బీ ఆర్ ఎస్ పార్టీలకు ఎందుకు అంత ఉలుకు. ఎవరు అవునన్నా కాదన్నా కమ్యూనిస్టులు బలపరిచిన కూటమికే ఎన్నికల్లో విజయం రానుంది. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కె మెజారిటీ సీట్లు వస్తాయి. కమ్యూనిస్టుల స్నేహం కాంగ్రెస్ కి కలిసి వస్తుంది. గతంలో ఎకరాకు 10 వేలు పంట నష్టపరిహారం అన్న కేసీఆర్ అవి ఇవ్వలేదుగాని ఇప్పుడు 25 వేలు ఇవ్వాలని అడగడం హాస్యాస్పదం. అకాల వర్షాలకు , సాగు నీరు లేక ఎండిన పంటలకు ఎకరాకు 10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు.

# ఆసిఫాబాద్‌లో ఏసీబీ దాడులు

## - లంచకొండి మహిళ ఎస్సై అరెస్టు

**కొమురం భీం** కొమురం భీం ఆసిఫాబాద్ లో ఏసీబీ దాడులు జరిపింది. రాజ్య లక్ష్మి అనే మహిళ ఎస్సై రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు...

# సిద్దిపేట నుండి పోస్ట్ కార్డు ఉద్యమం....

## - సీఎం రేవంత్ కు పోస్ట్ కార్డుల ద్వారా ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు..

## - సిద్ధిపేట నుండి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సిద్దిపేట రైతులు...



**సిద్ధిపేట** సిద్ధిపేట నుండి మరో ఉద్యమానికి.. వినూత్న కార్యక్రమానికి రైతులు శ్రీకారం చుట్టారు.. గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు... సిద్ధిపేట నియోజకవర్గం లో సిద్ధిపేట పత్తి మార్కెట్ యార్డ్ లో సిద్ధిపేట రూరల్ మండలం రాఘవా పూర్ లో, చిన్న కోడూర్ మండలం మార్కెట్ యార్డ్ లో రైతులు స్వచ్ఛందంగా సీఎం రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు వ్రాసారు... కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి రైతు హామీలు అమలు చేయక పోవడం తో రైతులు ఆవేదన చెందారు... పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదన ను సీఎం రేవంత్ కి పంపారు..

# గ్యాస్ వ్యాన్ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

**ఖమ్మం** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పల్లిపాడు కార్తీక్ విద్యాలయం సమీపంలో కల్వర్టు ను హెచ్.పీ గ్యాస్ కంపెనీకి చెందిన కొనిజర్ల సప్తగిరి ఏజెన్సీ వ్యాన్ ఢీకొని పల్టీ కొట్టింది.

వేగంగా కల్వర్టును ఢీకొనడంతో గ్యాస్ బండలు చెల్లాచెదురుగా పడిపోయింది. వ్యాన్ డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. అతడిని 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు. పెను ప్రమాదం తృటిలో తప్పింది.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



**జయశంకర్ భూపాలపల్లి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 22 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీలోకి ఆగని వలసలు..

## - ఓర్వకల్లు మండలం లో వైసిపి కి భారీ షాక్

## - 200 కుటుంబాలు టీడీపీ లో చేరిక...

**పాణ్యం** ఓర్వకల్లు మండలం పుడిచెర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,వైసిపి గ్రామ ముఖ్య నాయకుడు రాజన్న తో పాటు అతని అనుచరులు మరియు 200 కుటుంబాలు గౌరు చరిత వెంకట రెడ్డి దంపతుల సమక్షంలో కర్నూలు మధవి నగర్ నివాసం లో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది...వీరందరికీ గౌరు దంపతులు పసుపు కండువాలు కప్పి,సాదరంగా ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, మండల నాయకులు పాలకొలను సుధాకర్ రెడ్డి, నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి,పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, కల్లూరు మండలం పుసులూరు ప్రభాకర్ రెడ్డి, నన్నూరు కాజామియా ఖాజామియా, విజయుడు,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వాన్ని చాటుకున్న కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్



**గూడూరు** గూడూరు పట్టణం 20వ వార్డు కోటవీధి కి చెందిన షబ్బీర్ వారి కుటుంబ సభ్యులు శుభకార్యానికి వస్తువుల కొనుగోలుకు కర్నూలుకు ఆటోలో వెళ్తున్న సమయంలో ఆటో అదుపుతప్పి గూడూరు పెద్ద కాలువ వద్ద ఆటోబోల్తా పడిందని కోటవీధి షాషా, కౌన్సిలర్ నందకిషోర్ ల ద్వారా ఫోన్లో విషయాన్ని తెలుసుకున్న కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ గారు ప్రచారంలో ఉన్నా గాని ప్రచారాన్ని ఆపివేసి మానవతా హృదయంతో స్పందించి వెంటనే బయలుదేరి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వారిని ఆసుపత్రిలో చేర్పించినారు.. అలాగే గాయాలైన వారికి అవసరమైన వైద్యాన్ని అందించి, వీరి చికిత్స విషయంలో డాక్టర్లకు సలహాలు ఇచ్చి, ప్రత్యేక శ్రద్ధను చూపాలని కోరారు

# రైలు పట్టాల కింద నలిగి మృతి చెందిన ప్రయాణికుడు

**తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ లో ప్రమాదానికి గురై అక్కడే యువకుడు మృతి చెందాడు. ధవలేశ్వరం నివాసం చెప్తున్న ఇతను ధవలేశ్వరం నుంచి విజయవాడ వెళుతుండగా తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్లో మంచినీళ్లు కోసం దిగి బాటిల్ తీసుకుని తిరిగి ట్రైన్ ఎక్కే సమయంలో ట్రైన్ కదిలిపోవడంతో ఎక్కే సమయం లో రైలు బండికి ప్లాట్ఫారం మధ్య పడి నలిగి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

# గులాబీ పోస్టు కార్డుల ఉద్యమం

**హైదరాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల టైంలో బీఆర్ఎస్ పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మొదటి నుంచి ఆరోపిస్తున్న బీఆర్ఎస్... అమలు చేయడం లేదని ప్రజల్లోకి వెళ్తోంది. అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆరోపిస్తోంది. వేదిక ఏదైనా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు మాత్రం హామీలపైనే ఉంటున్నాయి. వంద రోజుల్లోనే కీలకమైన హామీలన్నింటినీ నెరవేరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా కొన్నింటిని కూడా అమలు చేయలేకపోయిందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఇదే అజెండాతో ఎన్నికల్లోకి వెళ్లాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికలను రిఫరెండమ్‌గా చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు... అన్ని హామీలు నెరవేర్చాకే పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లాలని సూచిస్తున్నార బీఆర్ఎస్ నేతలు. ఆ డిమాండ్ సీఎం రేవంత్ వరకు చేరేలా పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టబోతున్నట్టు తెలిపారు. తప్పుడు హామీలతో అన్ని వర్గాలను మోసం చేయడమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పక్క పార్టీ నేతలను చేర్చుకోవడంపైనే దృష్టి పెట్టారని విమర్శిస్తున్నారు హరీష్‌రావు.

# జగన్ కేసు దర్యాప్తు ముమ్మరం

**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన సీఎం జగన్‌పై గులకరాయి దాడి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నలుగురు అనుమానితులను తీసుకొని విచారిస్తున్నట్టు తెలుస్తోంది. వారిని రహస్య ప్రదేశంలో ప్రశ్నిస్తున్నారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. విజయవాడలో సీఎం జగన్ ఎన్నికల ప్రచారం చేస్తున్న టైంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గులకరాళ్లతో దాడి చేశారు.

ఈ రాయి తగిలి ఆయన నుదిటిపై గాయమైంది. దీనిపై అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఐపీసీ సెక్షన్ 307 కింద హత్యాయత్నం కేసు కట్టిన పోలీసులు ఆ దిశగానే దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును దర్యాప్తు చేసేందుకు విజయవాడ పశ్చిమ డీసీపీ హరికృష్ణ ఆధ్వర్యంలో 20 మందితో సిట్ వేశారు. ఇందులో ఆరు టీంలు పని చేస్తున్నాయి. వీళ్లంతా ఆధారాల కోసం అన్వేషిస్తున్నాయి. ఎటు నుంచి దాడి జరిగింది. ఎంత దూరంలో ఉండి ఎటాక్ చేశారనే కోణంలో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడకు వచ్చిన జనం తీసిన వీడియోలను కూడా పరిశీస్తున్నారు. వీళ్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలుస్తోంది.

అనుమానితులను రహస్య ప్రాంతంలో విచారిస్తున్నపోలీసులు కేసు దర్యాప్తు రెండు మూడు రోజుల్లో కొలిక్కి వస్తుందని చెబుతున్నారు. అదుపులో ఉన్న నిందితుల్లో రౌడీషీటర్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. దాడి జరిగిన ప్రాంతంలోని అన్ని చోట్ల ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. దాడి జరిగిన టైంలో కరెంటు లేకపోవడం దర్యాప్తుకు ప్రధాన అడ్డంకిగా మారిందంటున్నారు పోలీసులు. రోడ్‌షో జరిగిన ప్రాంతంలో ఉన్న పాఠశాల నుంచే రాయి విసిరినట్టు నిర్ధారించిన పోలీసులు అక్కడ ఉన్న వారిపై ఆరా తీస్తున్నారు. అంత దూరం నుంచి జగన్‌కు తగిలేలా రాయి ఎలా విసిరారనే కోణంలో కూడా దర్యాప్తు సాగుతోంది. క్యాట్‌బాల్ ఉపయోగించారా లేదా ఎయిర్ గన్ వాడారా అనేది పరిశీలిస్తున్నారు. అదే టైంలో ఆ ప్రాంతంలో జరిగిన ఫోన్ సంభాషణలపై కూడా పోలీసులు ఫోకస్ చేశారు. దాడి జరిగిన ప్రాంతంలో ఇన్‌కమింగ్, ఔట్‌గొయింగ్ కాల్స్‌ను పరిశీలిస్తున్నారు. ఒకే నెంబర్ నుంచి ఎక్కువ కాల్స్ వెళ్లినా, వచ్చినా వాటిపై ఆరా తీస్తున్నారు. ఇలా పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్న అధికారులు... అతి త్వరగా ఈ కేసు నిందితులను పట్టుకోవాలని చూస్తున్నారు.

# సమ్మర్ ట్రైన్స్... రెడీ

**హైదరాబాద్ :** వేసవి ప్రయాణికులతో రైళ్లు ఫుల్ అయిపోయాయి. ఏ ట్రైన్ చూసినా డిక్షైన్ చూపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రైన్‌లో వెళ్లడమంటే సాహసమే అని చెప్పాలి. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక ట్రైన్స్ వేస్తోంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 15 రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. రైల్వే ప్రయాణీకులు తాకిడి నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా రైళ్ల సంఖ్యను పెంచారు.

15 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. వేసవిలో పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రైళ్లు మే ఒకటో తేదీ నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు షెడ్యూల్ వారీగా రాకపోకలు కొనసాగిస్తాయని అధికారులు తెలిపారు. పాట్నా – సికింద్రాబాద్, హైదరాబాద్ – పాట్నా, దనపూర్ – సికింద్రాబాద్, దనపూర్ – బెంగుళూరు వంటి స్టేషన్ల మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. రైళ్లు, రిజర్వేషన్ వివరాలకు ఎస్‌సీఆర్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు అదనంగా ఏర్పాటు చేస్తున్న రైళ్ల వల్ల ప్రయాణీకులకు ఎంతో మేలు కలుగనుంది. వేసవి సెలవులు నేపథ్యంలో అనేక ప్రాంతాలకు, టూర్లకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. అందుకు అనుగుణంగా రైళ్లు లేకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించిన దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోంది. అదనంగా 15 రైళ్లను నడపాలని నిర్ణయించడం వల్ల వేలాది మంది ప్రయాణీకులు సాఫీగా ప్రయాణం సాగించేందుకు అవకాశం కలుగుతుంది. ప్రతిరోజూ వందలాది మంది ఆయా ప్రాంతాలు గుండా ప్రయాణాలు సాగించడానికి అనువుగా ఈ నిర్ణయం దోహదం చేస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు అలెర్ట్

## - మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు...

**విజయవాడ :** ఏపీలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన ఫీజు వివరాలను ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. జనరల్, ఒకేషనల్ కోర్సుల థియరీ పరీక్షలు రాయదల్చినవారు రూ.550 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అయితే పరీక్ష ఫీజు రూ.550తోపాటు ఒక్కో పేపర్‌కు రూ.160 చొప్పున అదనంగా చెల్లించాలని బోర్డు పేర్కొంది. అదేవిధంగా బ్రిడ్జికోర్సు పేపర్లు రాసేందుకు రూ.150 చెల్లించాలని సూచించింది. ఇక ప్రాక్టికల్స్ పరీక్ష ఫీజును రూ.250గా నిర్ణయించారు. పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులు, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు హాజరుకావాల్సినవారు ఈ మేరకు ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది.

విద్యార్థులు ఏప్రిల్ 18 నుంచి 24 వరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రకటన విడుదల చేసింది. ఇక జవాబు పత్రాల రీవెరిఫికేషన్‌కు రూ.1,300, రీకౌంటింగ్‌కు రూ.260 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 24 నుంచి జూన్ 1 వరకూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆయా తేదీల్లో ప్రతిరోజు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్‌లో, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండో సెషన్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు.

ఇంటర్‌లో ఫెయిల్ అయినా విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు, విద్యార్థులు ఏదైనా సబ్జెక్టులో మార్కులు తక్కువగా వస్తే ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాసుకోవచ్చు. ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు మే 24 నుంచి జూన్ 1 వరకు థియరీ పరీక్షలు నిర్వహించనుండగా.. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులతోపాటు, ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాలేకపోయిన విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూలును ప్రకటించారు. మే 1 నుంచి 4 వరకు సంబంధిత జిల్లా కేంద్రాల్లో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు.

ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాల్లో సందేహాలున్న ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జవాబు పత్రాల రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం అవకాశం కల్పిస్తున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఏప్రిల్ 18 నుంచి 24 వరకు నిర్ణీత మొత్తంలో ఫీజు చెల్లించి రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ చేసుకోవచ్చు. రీకౌంటింగ్ ద్వారా మరోసారి మార్కుల మూల్యాంకనం, రీవెరిఫికేషన్ ద్వారా జవాబుపత్రాల స్కానింగ్ కాపీలు, జవాబుపత్రాల వెరిఫికేషన్ కోరవచ్చు.ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 12న విడుదలైన సంగతి తెలిసిందే. ఫలితాలకు సంబంధించి ఇంటర్ ఫస్టియర్‌లో 67 శాతం, సెకండియర్‌లో 78 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

ఇందులో జనరల్ విభాగంలో ప్రథమ సంవత్సరం నుంచి 4,61,273 మంది పరీక్షలకు హాజరుకాగా.. వీరిలో 3,10,875 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 67 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇక ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలకు సంబంధించి 3,93,757 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. 3,06,528 మంది పరీక్షలో అర్హత సాధించారు. మొత్తం 78 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇక ఇంటర్ ఒకేషనల్ విభాగంలో ప్రథమ సంవత్సరం నుంచి 38,483 మంది పరీక్షలకు హాజరుకాగా.. వీరిలో 23,181 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 60 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇక ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలకు సంబంధించి 32,339 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. 23,000 మంది పరీక్షలో అర్హత సాధించారు. మొత్తం 80 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

# మోదీ వద్ద కేసీఆర్ సుపారీ

**నారాయణపేట (ప్రశ్న న్యూస్)** 'పాలమూరు బిడ్డను, రైతుబిడ్డను, పేదింటి బిడ్డను అలాంటి నేను ముఖ్యమంత్రిని అయితే ఎందుకు ఓర్వలేకపోతున్నారు? ఎప్పుడూ దొరల బిడ్డనే ముఖ్యమంత్రి కావాలా? ఆ తర్వాత మనవడు కావాలా? పాలమూరు బిడ్డ మాత్రం కావొద్దా? మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే శక్తి మాకు లేదా? కాగితాలపై సంతకం చేసే సత్తా మాకు లేదా?' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణపేటలో ఏర్పాటు చేసిన జనజాతర సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో దొరలకు టిక్కెట్లు ఇవ్వలేదని అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. పేదలు, బీసీ కులాలకు టిక్కెట్లు ఇచ్చామన్నారు.

## మాదిగలకు ప్రాధాన్యత ఇచ్చాం

అధికారంలో ఉన్నప్పుడు మాదిగలకు అన్యాయం చేసింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. మాదిగలకు తమ ప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. వర్గీకరణకు పార్టీని ఒప్పించి బిల్లు పెట్టించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంద కృష్ణ మాదిగను అన్యాయంగా అరెస్ట్ చేస్తే గళమెత్తింది తానే అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో ముదిరాజ్ బిడ్డకు టిక్కెట్ ఇచ్చి మనం గెలిపించుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా పది శాతం ఉందని, కానీ వారికి కేసీఆర్ ఒక్క టిక్కెట్ ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలో 14 లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఇస్తామన్నారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ సీకి మార్చాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలన్నారు. బంగ్లా రాజకీయాలను కుర్మ, యాదవులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. యాదవ బిడ్డ అనిల్‌కు తాము రాజ్యసభ ఇచ్చి గౌరవించామన్నారు.

## బీఆర్ఎస్‌తో డీకే అరుణ కుమ్మక్కయ్యారని ఆరోపణ

నారాయణపేట ప్రజలు ఎన్నో ఏళ్లుగా రైలు కూత కోసం ఎదురు చూస్తున్నారని, కానీ ఈ ప్రాంతం నుంచి గతంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ఎప్పుడూ రైలు కోసం కేసీఆర్‌ను అడగలేదని మండిపడ్డారు. ఇక్కడి బీజేపీ నేతలు కూడా ఇదే రైలు కోసం ప్రధాని మోదీని ఎప్పుడూ కలవలేదన్నారు. పాలమూరు – రంగారెడ్డికి ఒక్క పైసా అయినా డీకే అరుణ తెచ్చారా? అని ప్రశ్నించారు. డీకే అరుణ బీఆర్ఎస్‌తో కుమ్మక్కై రేవంత్ రెడ్డిని ఎలాగైనా ఓడించాలని కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. రూ.600 ఉన్న సిలిండర్‌ను మోదీ రూ.1200కు పెంచారని ఆరోపించారు. పదేళ్ల మోదీ పాలనలో పాలమూరు ఎండిపోయిందన్నారు.

## మంత్రులు రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారు

ఎన్ని కష్టాలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జెండాలు మాత్రం వదలలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ దొరలకు, పెత్తందార్లకు టిక్కెట్ ఇవ్వలేదన్నారు. పేదలకు, బీసీ కులాల వారికి అధిక ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు 35 కోట్ల మంది ఆడపడుచులు ఉచిత బస్సుల్లో ప్రయాణించారన్నారు. వంద రోజుల్లో ఎన్నో హామీలు నెరవేర్చామని పేర్కొన్నారు. 30వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మన మంత్రులు రోజుకు 18 గంటలు పని చేస్తూ కష్టపడుతున్నారన్నారు. కేసీఆర్ వందేళ్ల నాశనం చేస్తే తాము రాత్రింబవళ్లు కష్టపడి సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతలు బీఆర్ఎస్‌కు ఓటేశారని, ఇప్పుడు బీజేపీకి బీఆర్ఎస్ నేతలు వేయాలనుకుంటున్నారని ఆరోపించారు. రెండు పార్టీలు చీకటి ఒప్పందం పెట్టుకున్నాయన్నారు. చేవెళ్ల, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, జహీరాబాద్, భువనగిరి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ డమ్మీ కార్యకర్తలను పెట్టి బీజేపీకి సహకరిస్తున్నారన్నారు. తన కూతురు కవితను జైలు నుంచి విడిపించేందుకు కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ వద్ద తాకట్టు పెట్టారని విమర్శించారు. మోదీ వద్ద బీఆర్ఎస్‌ను ఎందుకు తాకట్టు పెట్టారో ఆ పార్టీ కార్యకర్తలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఐదు నియోజకవర్గాల్లో బీజేపీకి ఓటు వేయాలని కేసీఆర్ చెబుతున్నారన్నారు.

## నాపై కోపం ఉంటే నాతో కొట్లాడండి...

'నాపై కోపం ఉంటే నాతో కొట్లాడండి, మీరు మొగోళ్లయితే మా పార్టీ కార్యకర్తలతో కొట్లాడండి' అని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు సవాల్ చేశారు. ఎన్నికల కోడ్ వచ్చినందువల్ల తాను రైతు రుణమాఫీ చేయలేకపోయానని అగస్ట్ లోగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తామని హామీ ఇచ్చారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్నారు. వచ్చేసారి పండించే వడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. తెలంగాణ రైతాంగం అధైర్యపడవద్దని విజ్ఞప్తి చేశారు. మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో కష్టపడ్డ వారికి టిక్కెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఎవరి శ్రమా ఊరికే పోదన్నారు. అందరి త్యాగాన్ని గుర్తు పెట్టుకుంటామని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీలను నియమించి పేద ప్రజలను ఆదుకుంటామని తెలిపారు. ఇవన్నీ చేయాలంటే పాలమూరు, నాగర్ కర్నూలులో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని పిలుపునిచ్చారు.

# ఎన్నికల్లో ధనప్రవాహం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సాధారణంగా ఎన్నికలు వచ్చాయంటే చాలు డబ్బు, మద్యం ఏరులై పారుతుంది. ఓటర్లకు పంచడానికి, ప్రచారానికి, కార్యకర్తల ఖర్చులకు, సభలు, సమావేశాలకు డబ్బు ఉంటేనే పని జరుగుతుంది. దీంతో ఎన్నికల సమయంలో వందలు, వేల కోట్ల రూపాయలు చేతులు మారుతూ ఉంటాయి. ఇక ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని అడ్డుకునేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘా వేసి నిబంధనలకు విరుద్ధంగా తీసుకెళ్తున్న డబ్బును సీజ్ చేస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. ఇక ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన గత 45 రోజుల్లో ఏకంగా రూ.4650 కోట్లు పట్టుబడినట్లు తాజాగా అధికారులు వెల్లడించారు. ఇది 75 ఏళ్ల లోక్‌సభ ఎన్నికల చరిత్రలోనే అత్యధికమని పేర్కొన్నారు. అయితే ఎన్నికలకు ఇంకా చాలా రోజుల సమయం ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా వెల్లడించిన వివరాల ప్రకారం మార్చి 1 వ తేదీ నుంచి ఏప్రిల్ 13 వ తేదీ వరకు 45 రోజుల్లో మొత్తం రూ.4650 కోట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. అంటే రోజుకు రూ.100 కోట్ల మేర సీజ్ చేసినట్లు పేర్కొంది.ఇక ఈ రూ.4650 కోట్లలో డబ్బు, బంగారం, వెండి, మద్యం, ఇతర విలువైన వస్తువులు, డ్రగ్స్ ఉన్నట్లు ఈసీఐ వెల్లడించింది. అందులో డబ్బు రూ.395.39 కోట్లు కాగా, రూ.562.10 కోట్ల విలువైన బంగారం, వెండి, ఇతర లోహాలు స్వాధీనం చేసినట్లు తెలిపింది. మరోవైపు.. రూ.489.31 కోట్ల విలువ చేసే 3.58 కోట్ల లీటర్ల మద్యం తనిఖీల్లో పట్టుబడినట్లు వివరించింది. ఇక పట్టుబడిన వాటిలో అత్యధిక శాతం డ్రగ్స్ ఉన్నట్లు తెలిపింది. రూ.4,650 కోట్లలో 45 శాతం మేర రకరకాల మత్తుపదార్థాలు ఉన్నట్లు వెల్లడించింది. ఇప్పటివరకు రూ.2,068.85 కోట్ల విలువ చేసే డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పింది. 2019 సార్వత్రిక ఎన్నికల వేళ రూ. 1,279.9 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుకున్నారు.ఇవే కాకుండా టీవీలు, ఫ్రిడ్జ్‌లు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, బహుమతుల రూపంలో ఇచ్చే వస్తువులు కలిపి మరో రూ. 1,142.49 కోట్ల విలువైన సామాన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ వివరించింది. 75 ఏళ్ల లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఇదే అత్యధిక మొత్తమని అందులో ఈసీ వెల్లడించింది. 2019 ఎన్నికల్లో పట్టుబడిన మొత్తం వస్తువులు, డబ్బు విలువ రూ. 3,475 కోట్లు అని కానీ.. ఈసారి ఇప్పటివరకే రూ.4650 కోట్లు దొరికినట్లు చెప్పింది. గత ఎన్నికలతో పోలిస్తే ఇది 34 శాతం ఎక్కువ అని తెలిపింది.రాష్ట్రాల వారీగా చూస్తే రాజస్థాన్ తొలి స్థానంలో నిలిచింది. ఆ రాష్ట్రంలో రూ. 778.52 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాతి స్థానాల్లో గుజరాత్ రూ. 605 కోట్లు, తమిళనాడు రూ.460.8 కోట్లు, మహారాష్ట్ర రూ.431.3 కోట్లు, పంజాబ్ రూ. 311.8 కోట్లు పట్టుకున్నారు. తెలంగాణ నుంచి రూ. 121.84 కోట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ. 125.97 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ విడుదల చేసిన లెక్కల ప్రకారం తెలుస్తోంది.

# కవితకు 23 వరకు కస్టడీ

## సీబీఐ వాదన ఇదే

3 రోజుల కస్టడీ ముగిసిన అనంతరం సోమవారం కవితను సీబీఐ అధికారులు న్యాయమూర్తి కావేరి బవేజా ముందు ప్రవేశపెట్టారు. ఈ సమయంలో సీబీఐ తన వాదనలను వినిపించింది. 'సాక్ష్యాలను కవిత ముందు పెట్టి విచారించాం. ఆమెకు విచారణకు సహకరించడం లేదు. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ. 14 కోట్ల వ్యవహారంపై కవితను ప్రశ్నించాం. ఉద్దేశ పూర్వకంగా తప్పుదోవ పట్టించేలా కవిత సమాధానాలు చెప్పారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్ తో జరిగిన సమావేశాలపై ప్రశ్నించాం. ఆమె విచారణను, సాక్షులను ప్రభావితం చేయగలిగిన పలుకుబడి కలిగిన వ్యక్తి. కేసుకు సంబంధించిన ఆధారాలు ధ్వంసం చేయడంతో పాటు, చెరిపేసే అవకాశం ఉంది. కేసుకు సంబంధించి డిజిటల్ పరికరాలను, డాక్యుమెంట్లను పరిశీలించాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమెను విచారించేందుకు మరింత సమయం కావాలి.' అని కోర్టును కోరింది. అందుకోసం మరో 14 రోజులు కస్టడీ పొడిగించాలని సీబీఐ కోరగా.. 9 రోజుల కస్టడీకి అనుమతించింది. దీంతో కోర్టు ఈ నెల 23 వరకూ కస్టడీ పొడిగించింది.

**ఇది బీజేపీ కస్టడీ** మరోవైపు, కోర్టు నుంచి బయటకు వస్తున్న సమయంలో కవిత సీబీఐపై ఆరోపణలు చేశారు. ఇది సీబీఐ కస్టడీ కాదని, బీజేపీ కస్టడీ అని విమర్శించారు. 'సీబీఐ అధికారులు రెండేళ్ల నుంచి అడిగిందే అడుగుతున్నారు. బయట బీజేపీ వాళ్లు మాట్లాడేదే లోపల సీబీఐ వాళ్లు అడుగుతున్నారు. ఇందులో కొత్తది ఏమీ లేదు.' అని అసహనం వ్యక్తం చేశారు.

**కవితపై న్యాయమూర్తి ఆగ్రహం** ఈ నేపథ్యంలో కవితపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోసారి అలా మాట్లాడవద్దంటూ హెచ్చరించారు. జర్నలిస్టులు ప్రశ్నలు అడిగినా ఎలా మాట్లాడుతారంటూ అసహనం వ్యక్తం చేశారు.

# రేవంత్ టార్గెట్ రీచ్ అయ్యేనా.?

బాటలు వేస్తుందని అంచనా వేస్తున్నారు.

## నెరవేర్చని హామీలతో ఇబ్బంది..

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ జాప్యం చేస్తోంది. ప్రధానంగా రైతు రుణమాఫీ చేయలేదు. మహిళలకు రూ.2,500 ఆర్థికసాయం అందలేదు. కొత్త రేషన్‌కార్డులు జారీ చేయలేదు. కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇవ్వడం లేదు. వ్యవసాయానికి సాగునీటి సమస్య, కరెంటు కష్టాలు, పెన్షన్ల పెంపు జరుగలేదు. దీంతో ఇవి ఎన్నికల్లో ప్రభావం చూసే అవకాశం ఉంది.

## బీజేపీ పుంజుకునే అవకాశం..

ఇక ఈ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ మరింత పుంజుకుంటుందని తెలుస్తోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ 8 స్థానాల్లో గెలిచింది. 13 శాతంపైగా ఓట్లు సాధించింది. ఇక కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుందన్న భావన చాలా మందిలో ఉంది. యువత బీజేపీకి మద్దతుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ గతంలో గెలిచిన 4 స్థానాలకు, మరో 4 స్థానాలు జత కలిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్న బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలనుకుంటోంది. ఇది కాంగ్రెస్ వైఫల్యాలనే ప్రచారాస్త్రాలుగా మలుచుకుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ టార్గెట్ రీచ్ అవడం కష్టంగా కనిపిస్తోంది. ఈ టార్గెట్ మిస్ అయితే రేవంత్ సెల్ఫ్ గోల్ కొట్టుకున్నట్లే.

## భారమంతా రేవంత్‌పైనే..

ఇక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అన్నీ తానై అధికారంలోకి తెచ్చిన రేవంత్‌పైనే లోక్‌సభ ఎన్నికల భారం పడే అవకాశం ఉంది. మంత్రులు సైలెంట్‌గా ఉన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటం చేయక తప్పని పరిస్థితి. ఇటీవలే అధికారంలోకి వచ్చిన రాష్ట్రం కాబట్టి తెలంగాణపై కాంగ్రెస్ అధిష్టానం భారీగా ఆశలు పెట్టుకుంది. ఆ ఆశలను నిలబెట్టాలంటే రేవంత్‌రెడ్డి మరింత శ్రమించక తప్పదు. ఆ శ్రమకు తగ్గ ఫలితం వస్తే కాంగ్రెస్‌లో ఆయనకు తిరుగుండదు. తేడా వస్తే మాత్రం అన్ని వేళ్లు రేవంత్‌నే చూపిస్తాయి. ప్రతిపక్షాల రేవంత్ పాలననే టార్గెట్ చేస్తాయి.

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

ఏప్రిల్ 23 వరకూ కస్టడీ పొడిగిస్తూ న్యాయమూర్తి కావేరి బవేజా తీర్పు వెలువరించారు. కాగా, లిక్కర్ పాలసీకి సంబంధించి మనీ లాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం కొన్ని రోజుల పాటు ఆయన్ను ఈడీ అధికారులు తమ కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఆ తర్వాత కోర్టు ఆయనకు ఏప్రిల్ 15 వరకూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. తన అరెస్టుపై సవాల్ చేస్తూ కేజ్రీవాల్ వేసిన పిటిషన్ పై ఇటీవల విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తాజాగా ఆ పిటిషన్ కొట్టేస్తూ తీర్పు ఇచ్చింది. లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీకి నష్టం చేసేందుకే సరిగ్గా సమయం చూసుకుని ఈడీ తనను అరెస్ట్ చేసిందన్న వాదనను కోర్టు తోసిపుచ్చింది. లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ కు సంబంధించి కేజ్రీవాల్ అరెస్టుకు తగిన ఆధారాలు ఉన్నాయని ఆయన అరెస్టును సమర్థించింది. ఈ సందర్భంగా కోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సీఎంకు ఓ న్యాయం, సామాన్యులకో ఓ న్యాయం అనేది ఉండదు. సీఎం అయినంత మాత్రాన ప్రత్యేక హక్కులు ఏమీ ఉండవు. నిందితుడి వీలుని బట్టి విచారణ జరపడం సాధ్యం కాదు. విచారణ ఎలా సాగాలో నిందితుడు చెప్పాల్సిన అవసరం లేదు.' అని పేర్కొంది. హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# దేవుడు పెద్ద స్క్రిప్టే రాశాడేమో

ఎంత దగ్గరగా ఉందో విపక్షాలు ఎంత దూరంగో ఉన్నాయో తెలుస్తోంది. ఈ తాటాకు చప్పుళ్లకు మీ బిడ్డ అదరడు, బెదరడు" అని వైఎస్ జగన్ అన్నారు. " నా నుదుటి మీద వారు చేసిన గాయం పదిరోజుల్లో తగ్గిపోతుందేమో కానీ పేద ప్రజలకు చంద్రబాబు చేసిన గాయాలు ఎప్పటికీ మానవు. వారు మర్చిపోరు. నా నుదుటి మీద వారు చేసిన ఈ గాయంతో బయటపడ్డానంటే దేవుడు ఇంకా పెద్ద స్క్రిప్టే రాశాడేమో అనిపిస్తోంది. గాయపరచటం, మోసం చేయటం, కుట్రలు చేయడం చంద్రబాబు నైజమైతే ఇంటింటికీ మంచి చేయడం మీ బిడ్డ నైజం. చంద్రబాబుకు తెలిసిందల్లా దొంగ వాగ్దానాలతో మోసం చేయడం ఒక్కటే. చంద్రబాబును నమ్మడం అంటే చెరువుల్లో చేపలకు కొంగలను కాపలా పెట్టడమే. చంద్రబాబును నమ్మడం అంటే దొంగ చేతికి తాళాలు ఇవ్వడమే. ఆయన్ని నమ్మడం అంటే పులి నోట్లో తలకాయ పెట్టేడమే"అని వైఎస్ జగన్ అన్నారు

# తెలంగాణలో మరో ఫ్యామిలీ

**- అధికారంలోకి వచ్చిందంతే**

విమర్శించారు. హామీలు ఎందుకు అమలు చేయట్లేదని తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారని కిషన్ అన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, రైతులకు ఇబ్బంది ఉంటే రాష్ట్ర పార్టీ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. కిసాన్ సమ్మాన్ నిధులు జమకావడంలో ఏమైనా పొరపాట్లు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తెలంగాణ రైతాంగానికి ఇబ్బందుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 9904119119 అందుబాటులో ఉంచుతున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన గ్యారంటీల అమలుకు ప్రణాళిక ఉందా అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12,000, వరి పంటకు రూ.500 బోనస్, పంట నష్టపోయిన అన్నదాతలకు రూ.25,000 ఇవ్వాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ తీరుతో కర్షకుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. గజదొంగలు పోయి ఇప్పుడు ఘరానా దొంగలు వచ్చారని కాంగ్రెస్ పార్టీపై విమర్శించారు. కొత్తగా తీసుకున్న అప్పులను డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఇంకా రుణమాఫీ ఎందుకు చేయలేదో ముఖ్యమంత్రి అన్నదాతలకు సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీవన్నీ బోగస్ డిక్లరేషన్ లని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం దేశంలో యూరియా కొరత లేకుండా చేసిందని, రైతుల మేలు కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు.

# ఏపీ, తెలంగాణ సీఎస్‌ల కీలక భేటీ

ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు డా.కెఎస్. జవహర్ రెడ్డి, శాంతి కుమారిల అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ మే 13 న జరిగే పోలింగ్ ను సక్రమంగా నిర్వహించేందుకు ఇప్పటికే సరిహద్దు రాష్ట్రాల పరిధిలోని జిల్లా కలెక్టర్లు,వివిధ శాఖల ఉన్నతాధికారుల సమన్వయ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అక్రమ మద్యం,ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ వస్తువుల రవాణా,మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేశామని తెలిపారు. శాంతి భద్రతల పరిస్థితి కూడా పూర్తిగా అదుపులో ఉందని ఇదే రకమైన వాతావరణాన్ని పోలింగ్ పూర్తయ్యే వరకు మరింత పకడ్బందీగా కొనసాగేలా ఉభయ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల స్థాయి సమావేశం దోహద పడుతుందని పేర్కొన్నారు. గోవా,కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి అక్రమ మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు రాష్ట్రంలోకి అక్రమంగా రవాణా కాకుండా ఆయా సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న చెక్-పోస్టులలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు.ఇప్పటికే తెలంగాణా ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా 36 అంతరాష్ట్ర చెక్-పోస్టులు, ఆటవీ శాఖకు సంబంధించి మూడు అంతరాష్ట్ర చెక్ పోస్టులు,ఎక్సయిజ్ శాఖ ద్వారా ఎనిమిది,224 ఎన్ఫోర్స్మెంట్ బృందాలు, వాణిజ్య పన్నుల ద్వారా 7 చెక్-పోస్టులను ఏర్పాటు చేసి 24 గంటలపాటు పటిష్టమైన గస్తీని ఏర్పాటు చేశామని వివరించారు.తెలంగాణలో తీవ్రవాద ప్రాబల్యం లేదని, చత్తీస్గఢ్ నుండి మావోయిస్టుల కార్యకలాపాలు జరుగకుండా ఇరురాష్ట్రాల పోలీసులు,కేంద్ర పోలీస్ బలగాల మధ్య పటిష్టమైన సమన్వయంతో పని చేస్తున్నామని సిఎస్ శాంతి కుమారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ, లోక్ సభ స్థానాలకు మే 13న ఒకేసారి ఎన్నికలు జరగనున్నందున ఎన్నికలను స్వేచ్ఛగా శాంతి యుతంగా నిర్వహించేందుకు తెలంగాణాతో కలిసి పూర్తి స్థాయి సమన్వయంతో కృషి చేస్తున్నామన్నారు.ఆంధ్రప్రదేశ్ లో అక్రమ మద్యం,గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిరోధానికి ఆపరేషన్ పరివర్తన పేరిట చేపట్టిన స్పెషల్ డ్రైవ్ సత్ఫలితాలను ఇచ్చిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తోఉన్న వివిధ రాష్ట్ర సరిహద్దుల్లో పలు శాఖల ద్వారా 129 పైగా ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఓటర్లను ప్రలోబ పెట్టేందుకు అక్రమ మద్యం రవాణా,డబ్బు పంపిణీ,వివిధ వస్తువుల రవాణాను నియంత్రించేందుకు ఈ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ద్వారా పటిష్టమైన నిఘా చర్యలు చేపట్టామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల ఎన్ఫోర్స్మెంట్ బృందాలు మంచి సమన్వయంతో పని చేస్తున్నాయని సిఎస్ జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవి గుప్త, అడిషనల్ డీజీలు శివధర్ రెడ్డి, మహేష్ భగవత్, ఏపీ అడిషనల్ డీజీ డా.శంకబ్రత బాగ్చి, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా.రజత్ భార్గవ, తెలంగాణ పీసీసీఎఫ్ ఆర్.ఎం.డొబ్రియెల్, ఏపీ పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరి తదితర అధికారులు హాజరయ్యారు.

# రాయో, వస్తువో తగిలి మాయం అయిందా?

## బటన్ నొక్కడం పెద్ద పని అనుకుంటున్నాడు

పడగొట్టి, చెడగొట్టి, భయపెట్టి, బాధపెట్టి, హింసించి ఆనందం పొందేవాడు ఈ జగన్ సైకో. తనకు తెలియదు తెలిసినవాళ్లు చెబితే వినని మూరు?డు. అఖండమైన మెజారిటీతో గెలిపిస్తే తనను తాను నిరూపించుకోకుండా అభివృద్ధిని పట్టించుకోకుండా, తనను తాను నిరూపించుకోకుండా సమయాన్నంతా ప్రతిపక్షాన్ని అణచివేయడానికే ఉపయోగించుకున్నాడు. ప్రజల భవిష్యత్తును పణంగా పెట్టి అప్పులు చేసి బటన్ నొక్కుతున్నాడు. బటన్ నొక్కడం పెద్ద పని అనుకుంటున్నాడు మంచం మీద ఉన్న ముసలమ్మ కూడా బటన్ నొక్కుతుంది. సంపద సృష్టించాలి, ఆదాయాన్ని పెంచాలి పెంచిన ఆదాయాన్ని పేదలకు పంచాలి, యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి అదీ పరిపాలన. అమరావతి కోసం 35 వేల ఎకరాలు సేకరించి, రూ.10 వేల కోట్లతో భవనాలు నిర్మిస్తే ఎవరికో పేరు వస్తుందని పాడుబెట్టిన వాడు, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన దుర్మార్గుడు ఈ సైకో ముఖ్యమంత్రి. నాకు పేరు వస్తుందని లక్షల టిడ్కోల ఇళ్లు పేదలకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన దుర్మార్గుడు ఈ వ్యక్తి. అన్ని వ్యవస్థలను భ్రష్టుపట్టించి అదొక హీరోయిజం అన్నట్టు మాట్లాడుతున్నాడు. ఏ రోడ్డుకైనా మట్టి వేశాడా, వ్యవసాయ శాఖ పనిచేస్తోందా, సాగునీటి శాఖ పనిచేస్తోందా, ఒక్క ప్రాజెక్టు కట్టాడా, విద్యాశాఖ పనిచేస్తోందా, ఆరోగ్య శాఖ పనిచేస్తోందా, ఆసుపత్రుల్లో మందులు ఉన్నాయా? ఏం చేశాడు? ఒక్క పని మాత్రం చేశాడు సమాజంలో గాలోళ్లను పెంచాడు ఇక్కడ కూడా ఒక గాలోడ్ని పెంచాడు. ఇక్కడ ఒక ఎమ్మెల్యే ఉన్నాడు అసలు గాలోడు ఇతనే. ఈ గాలోడ్ని నేను ఎప్పుడూ చూడలేదు. ఇలాంటి గాలోళ్లను పెంచి లక్షల కోట్లు దుర్వినియోగం చేశాడు.

## సరే... ఇది డ్రామా కాదనుకుందాం...

ఇది డ్రామా కాదు, నేను కూడా ఒప్పుకుంటున్నా. రాయో ఇంకేదో వచ్చింది పడ్డది. ఆ పడిన వస్తువు అక్కడ ఉండాలి కదా! ఆ తగిలిన వస్తువు వెంటనే మాయం అయిపోయిందా? జగన్ వచ్చాడంట కరెంటు పోయిందంట అందుకు నేను బాధ్యుడ్నంట ప్రభుత్వం నీదా నాదా? నీ ప్రభుత్వంలో కరెంటు పోతే నాదా బాధ్యత! నా ప్రభుత్వంలో ఉన్నప్పుడు నన్ను తిట్టావు, ఇప్పుడు నీ ప్రభుత్వంలోనూ నన్ను తిడుతున్నావు. సరే కరెంటు పోయింది బస్సు మీద ఎందుకు నిలబడ్డావ్? ఏం చేస్తున్నారు పోలీసులు తీసుకుపోవాలి కదా లోపలికి! నువ్వొక వీఐపీవి కదా, ముఖ్యమంత్రివి కదా, సెక్యూరిటీ సమస్య ఉంది కదా, వాడొక రాయి వేశాడంట, ఇది జరిగిన ఐదు నిమిషాలకే బస్సు ముందు నాపై ప్లకార్డులు ప్రదర్శించారు డ్రామా కాకపోతే ఏంటయ్యా ఇది! డ్రామా మాస్టరూ నీ డ్రామాలన్నీ ప్రజలకు తెలిసిపోయాయి ఇంకెవరూ నమ్మరు. ఈ డ్రామా కంపెనీలు డ్రామాలు మానెయ్యాలి ప్రజల కోసం పనిచేయాలి. నీ మీద రాయేస్తే నేను ఖండించాను. నా మీద రాయేస్తే ఎప్పుడైనా నువ్వు ఖండించావా? నువ్వేమైనా పెద్ద నాయకుడివా మీ నాన్న కంటే నేను ముందు ముఖ్యమంత్రిని అయ్యాను. నీకు ప్రజలు అవకాశం ఇచ్చారు దానికి నేనేమీ తప్పుబట్టడంలేదు. కానీ అవకాశం వచ్చినప్పుడు దాన్ని దుర్వినియోగం చేస్తూ, పెద్దాచిన్నా లేకుండా ప్రతి ఒక్కరినీ ఇష్టానుసారం పేటీఎం బ్యాచ్ లతో తిట్టిస్తున్నావు. పవన్ కల్యాణ్ వస్తే నోరుపారేసుకుంటావు. ఇవాళ కూడా ఓ వ్యక్తి మాట్లాడుతున్నాడు పిఠాపురంలో ఓడిస్తారంట, వీడ్ని మేం పులివెందులలో ఓడించలేమంట. ఆ కొవ్వు తగ్గించడానికే ఈ ఎన్నికలు. ఈ సందర్భంగా చెబుతున్నాం ఎమ్మార్పీఎస్ పోరాటానికి మద్దతుగా ఉంటాం వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం అందరికీ న్యాయం చేసి మళ్లీ ఆంధ్రప్రదేశ్ ను, తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలపడమే మా లక్ష్యం.

## ఎగిరెగిరిపడుతున్నాడు

ఇక్కడ ఒకతను ఉన్నాడు ఎగిరెగిరి పడుతున్నాడు. రెండ్రోజులు ఆగితే తెలుస్తుంది నీళ్లలో పడిన చేపలా ఎలా ఎగురుతుందో, రేపు నీళ్లు అయిపోయాక రోడ్డు మీద పడేస్తే ఆ చేప ఎలా గిజగిజలాడబోతోందో మీరే చూడబోతున్నారు.

## నేను వస్తేనే ఉద్యోగాలు...

జాబు రావాలంటే బాబు రావాలని మా యువత కోరుకుంటోంది. నేను వస్తే ఉద్యోగాలు వస్తాయి జగన్ వస్తే గంజాయి వస్తుంది, జే బ్రాండ్ వస్తుంది, డ్రగ్స్ వస్తాయి. మేం అధికారంలోకి వస్తే కేంద్రం ఇచ్చే యువశక్తి పథకాన్ని కలుపుకుని ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. భోగాపురంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు రావాలని నా సంకల్పం. విశాఖపట్నం నుంచి భావనపాడు వరకు బీచ్ రోడ్ తీసుకుపోవాలని నా సంకల్పం. ఈ రెండింటి మధ్య పరిశ్రమలను, టూరిజంను ప్రోత్సహిస్తే మా తమ్ముళ్లు ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు పోవాలా? మంచి నీటితో కిడ్నీ సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయి. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అందుకోసమే. గోదావరి నీళ్లు వంశధారకు తీసుకురావాలి వంశధార నీళ్లు బారువ వరకు తీసుకెళ్లాలనేది నా ఆలోచన.

## ఐఏఎస్ అధికారులకు అడ్మినిస్ట్రేషన్ నేర్పిస్తున్నా

నిన్ననే నేను, పవన్ కల్యాణ్ ఆలోచించాం. యువతలో ఉన్న ప్రతిభను గుర్తిస్తాం. మీరు జీవితంలో ఏం కావాలని కోరుకుంటారో, ఆ దిశగా స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇప్పించి సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారుచేసే బాధ్యత నాది. ఏదీ అసాధ్యం కాదు. నేను కూడా ఒక సాధారణ కుటుంబంలోనే పుట్టాను. నేను సాధన చేశాను, ఇవాళ ముఖ్యమంత్రి అయ్యాను ఐఏఎస్ అధికారులకు అడ్మినిస్ట్రేషన్ నేర్పిస్తున్నాను. ఇక్కడ అచ్చెన్నాయుడు ఉన్నారు ఆయన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. కానీ వైసీపీలో పెత్తనం ఎవరి దగ్గర ఉంది? తెలుగుదేశం పార్టీలో ఉత్తరాంధ్ర నేతలు రాష్ట్రానికి నాయకత్వం వహిస్తుంటే వైసీపీలో విజయసాయిరెడ్డి, లేకపోతే సుబ్బారెడ్డి, లేకపోతే సజ్జల రెడ్డి, పెద్దిరెడ్డి వీళ్లది పెత్తనం. వీళ్లొక నాయకులా? వీళ్లు మీకోసం ఉత్తరాంధ్రకు రాలేదు విశాఖపట్నంలో ఉండే భూములపై ప్రేమతో వచ్చారు. అనకొండల మాదిరిగా వచ్చి ఉత్తరాంధ్రలో భూములు కబ్జా చేశారు ఎక్కడికక్కడ దోచేశారు.

# వైఎస్సార్ మార్క్ కాదు, జగన్ మార్క్ పాలన

రాజకీయాల పాలన అని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ పాలన కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఎన్నికలు రాగానే వైసీపీ, టీడీపీ ఓటుకు రూ.5 వేలు ఇస్తారట. వాళ్లు ఎంత ఇచ్చినా తీసుకోవాలని, అవి అక్రమంగా సంపాదించిన డబ్బులేనని షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటు అనేది మీ ఆయుధం, ఈ సారి ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. ఈ సారి వేసే ఓటు మీ బిడ్డల భవిష్యత్ కోసం వేయాలి. రాష్ట్రంలో మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా రాజ్యమేలుతున్నాయంటూ మండిపడ్డారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు, జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. దాంతో ఇద్దరి పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్ళిందని విమర్శలు గుప్పించారు.

## రాజధాని లేదు, 10 రెట్లు పెరిగిన నిరుద్యోగం

ఏపీకి రాష్ట్రానికి రాజధాని ఎందుకు లేదంటే ఒక ముఖ్యమంత్రి రాజధానిపై 3డీ గ్రాఫిక్స్ చూపించారు. జగన్ 3 రాజధానులు అన్నారు. సీన్ కట్ చేస్తే 10 ఏళ్లు గడిచే సరికి ఏ రాజధాని లేదు. రాష్ట్రంలో జగన్ పాలనలో మోసపోని వర్గం లేదు. రైతులను అప్పుల పాలు చేశారు. అప్పులేని రైతు ఏపిలో లేనే లేదు. వ్యవసాయం దండుగ అన్నట్లు మార్చేశారు. చివరికి డ్రిప్ మీద సబ్సిడీ కూడా ఎత్తివేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం 10 రెట్లు పెరిగింది. అధికారంలో వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. జగనన్న కుంభకర్ణుడి లెక్క ఇన్నాళ్లు నిద్ర పోయారు. ఎన్నికల ముందు నిద్రలేచి జాబ్ నోటిఫికేషన్లు అని హడావుడి చేస్తున్నారు. మ్యానిఫెస్టో అంటే భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని చెప్పే జగన్ మద్య నిషేధం అని చెప్పి సర్కారే మద్యం అమ్ముతోందని సెటైర్లు వేశారు. కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. వైఎస్సార్ ఆశయాలు నిలబెట్టడం అంటే ఇదేనా అని షర్మిల ప్రశ్నించారు. జగన్ రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని విమర్శించారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే 10 ఏళ్లు హోదా ప్రత్యేక హోదాపై సంతకం చేస్తామన్నారు.

# ఏప్రియల్ 17వ శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణోత్సవం

**శ్రీశైలం** ఈ నెల 17న శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో సీతారామచంద్రస్వామివార్ల కల్యాణోత్సవం జరిపించబడుతుంది.ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆంజనేయస్వామివారి ఆలయంలో ఉదయం నుండి సీతారాముల వారికి, ఆ తరువాత అంజనేయస్వామి వారికి విశేష పూజాధికాలు జరిపించబడుతాయి.

తరువాత ఉదయం గం.9.30 నుండి సీతారాముల కల్యాణోత్సవం జరిపించబడుతుంది.ఈ కళ్యాణమహోత్సవంలో ముందుగా లోకసంక్షేమాన్ని కాంక్షిస్తూ సంకల్పం పఠించబడుతుంది. తరువాత కల్యాణోత్సవం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడుతుంది.అనంతరం వృద్ధి, అభ్యుదయాలను కాంక్షిస్తూ పుణ్యాహవచనం జరిపించబడుతుంది. ఆ తరువాత కంకణపూజ, కంకణధారణ, యజ్ఞోపవీతపూజ, యజ్ఞోపవీతధారణ, నూతన వస్త్ర సమర్పణ, వరపూజ, ప్రవర పఠన, గౌరీపూజ, మాంగల్య పూజ, శ్రీ సీతాదేవి వారికి మాంగల్యధారణ తలంబ్రాలు మొదలైన కార్యక్రమాలలో సంప్రదాయ బద్ధంగా సీతారామ కల్యాణం జరిపించబడుతుంది. కల్యాణోత్సవం తరువాత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయబడుతాయి.

## అమర్‌సింగ్ చంకీలకు
# మంచి స్పందన

ప్రముఖ పంజాబీ గాయకుడు అమర్ సింగ్ చంకీల 27 ఏళ్ల వయసులోనే హత్యకు గురైన సంగతి తెలిసిందే! ఆయన జీవితం ఆధారంగా 'అమర్‌సింగ్ చంకీల'చిత్రాన్ని తెరకెక్కించారు. ఇంతియాజ్ అలీ దర్శకత్వం వహించారు. బాలీవుడ్ నటుడు దిల్జిత్ దొసాంజ్, పరిణీతి చోప్రాప్రధాన పాత్రధారులు. ఏప్రిల్ 12న నెట్‌ప్లిక్స్ వేదికగా విడుదలైన ఈ చిత్రం విశేష ఆదరణ పొందుతోంది. ఈ చిత్రంలో ఆమె పోషించిన అమర్‌జోత్ కౌర్ పాత్రకు వస్తున్న స్పందన గురించి పరిణీతి స్పందించారు. అమర్ సింగ్ చంకీల' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తోన్న స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. ఆనందంతో కన్నీళ్లు ఆగడం లేదు. పరిణీతి ఈజ్ బ్యాక్.. అనే మాటలు చాలా గట్టిగా వినిపిస్తున్నాయి. ఇంత స్పందన నేను ఊహించలేదు. అవును.. నేను తిరిగొచ్చేశా. ఎక్కడికీ వెళ్లను. సినీ ప్రేమికులు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు మనసు నిండిపోయింది' ప్రియాంక చోప్రా సోదరిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నటి పరిణీతి చోప్రా 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్లా'లో కీలక పాత్ర పోషించారు. 'శుద్ధ్ దేశీ రొమాన్స్' , 'ఇషక్ జాదే', 'దావత్ ఏ ఇష్క్', 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా నటించి అలరించారు. ఆప్ యువ నాయకుడు రాఘవ్ చద్దాను గతేడాది ఆమె వివాహం చేసుకొన్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు స్వస్తి చెబుతారని అంతా భావించారు. కానీ తాజా పోస్ట్‌తో ఆ ఆ ఊహాగానాలకు చెక్ పెట్టారు.






## 18న వస్తోన్న పొట్టేల్ సినిమా

మల్లేశం, వకీల్‌సాబ్, మ్యాస్ట్రో వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల తాజాగా తంత్ర సినిమాతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ముందుకురాబోతుంది. ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్న తాజా చిత్రం 'పొట్టేల్' యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు 'బంధం రేగడ్', 'సవారీ' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న సాహిత్ మోతుకురి దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, పాటలు తెగ ఆకట్టుకున్నాయి. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి చిత్రయూనిట్ టీజర్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా టీజర్‌ను శ్రీరామ నవమి కానుకగా ఏప్రిల్ 18న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సినిమాను ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.



## వేడుకగా శంకర్ కుమార్తె
# వివాహం

ప్రముఖ దర్శకుడు శంకర్ పెద్ద కుమార్తె ఐశ్వర్య వివాహం వేడుకగా జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్ తరుణ్ కార్తీక్ తో సోమవారం ఉదయం ఆమె ఏడడుగులు వేశారు. చెన్నైలో ప్రముఖ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలో ఇరు కుటుంబాలు, సినీ ప్రముఖులు సందడి చేశారు. కమల్‌హాసన్, రజనీకాంత్, నయనతార – విఘ్నేశ్ శివన్ దంపతులు, సూర్య, కార్తి, నరేశ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కొత్త జంటకు నెటిజన్లు అభినందనలు తెలుపుతున్నారు. వైద్యురాలైన ఐశ్వర్యకు ఇది రెండో వివాహం. 2021లో క్రికెటర్ రోహిత్‌తో ఆమె వివాహం జరిగింది. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు. రోహిత్‌పై వచ్చిన పలు ఆరోపణల కారణంగానే ఆమె విడిపోయినట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం సాగింది. తరుణ్ కార్తీక్.. శంకర్ సినిమాలకూ సహాయ దర్శకుడిగా పని చేస్తున్నారు. శంకర్ ప్రస్తుతం రెండు పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్నారు. కమల్ హాసన్ హీరోగా తెరకెక్కుతోన్న 'భారతీయుడు 2' జూన్‌లో విడుదల కానుంది. రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'గేమ్ ఛేంజర్' సెప్టెంబర్, అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది.



## సీతా కళ్యాణ వైభోగమే'
# 26న విడుదల

సుమన్ తేజ్ , గరీమ చౌహన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మిస్తున్న చిత్రం 'సీతా కళ్యాణ వైభోగమే'. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 26న భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. ఈ మేరకు చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. హీరో హీరోయిన్లు, దర్శక నిర్మాతలు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా మీడియాకు చిత్ర విశేషాలను తెలియజేశారు. ఈ సందర్భంగా హీరో సుమన్ తేజ్ మాట్లాడుతూ.. కొత్త హీరోని నమ్మి సినిమా తీయడం అంత ఈజీ కాదు. మా మీద నమ్మకంతో చిత్రాన్ని తీసిన నిర్మాత రాచాల యుగంధర్‌కి థాంక్స్. గరీమ చౌహాన్ చక్కగా నటించారు. మా దర్శకుడు సతీష్ గారు అన్ని అంశాలను కలగలపి మంచి కమర్షియల్ సినిమాను తీశారు. గగన్ విహారి చాలా వైల్డ్‌గా నటించారు. సంగీతం, కెమెరా వర్క్ అద్భుతంగా ఉంటుంది. మా ఫ్యాషన్ పార్ట్నర్స్ అయిన నీరుస్‌కు థాంక్స్. మా చిత్రాన్ని ఆడియెన్స్ ఆదరించాలని కోరారు. హీరోయిన్ గరీమ చౌహాన్ మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న ప్రేమకు థాంక్స్. నాకు ఇదే మొదటి చిత్రం. ఇక్కడ అందరూ నన్ను ప్రోత్సహిస్తున్నారు. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. మహిళలకు తగిన ప్రాధాన్యం, గౌరవం ఇవ్వాలని చెప్పే సినిమా ఇది. మా మూవీని చూసి అందరూ ఆదరించండని అన్నారు. నటుడు గగన్ విహారి మాట్లాడుతూ.. ధర్మపురితో హీరోగా నాకు మంచి పేరు వచ్చింది. దర్శకుడు సతీష్ గారు సీతా కళ్యాణ వైభోగమే కథ చెప్పారు. టైటిల్ వింటేనే ఎంతో హాయిగా అనిపించింది. రాముడు, సీత అనే కాన్సెప్ట్‌తోనే ఈ చిత్రాన్ని తీశారు. ఇందులో నేను చాలా వైల్డ్‌గా కనిపిస్తాను. మా చిత్రాన్ని ప్రేక్షకులు చూసి సక్సెస్ చేయాలని అన్నారు.




## వారణాసిలో రణ్‌వీర్, కృతి సనన్



విలక్షణ నటనతో ఎంటర్‌టైన్ చేసే అతికొద్ది మంది బాలీవుడ్ యాక్టర్లలో ఒకడు రన్‌వీర్ సింగ్. అందం, అభినయం, స్టన్నింగ్ యాక్టింగ్‌తో ఇంప్రెస్ చేసే టాలెంట్ ఉన్న బ్యూటీ కృతిసనన్. ఈ భామ గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేదు. ఈ ఇద్దరు యాక్టర్లు ఒక్కచోట సందడి చేస్తే ఎలా ఉంటుంది. రన్‌వీర్, కృతిసనన్ పాపులర్ డిజైనర్ మనీశ్ మల్హోత్రా ఫ్యాషన్ షోలో థీమ్‌ను ప్రతిబింబించే కాస్ట్యూమ్స్‌లో ర్యాంప్ వాక్ చేసి ఔరా అనిపించారు. అనంతరం రన్‌వీర్‌సింగ్, కృతిసనన్ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయాన్ని సందర్శించారు. రన్‌వీర్‌సింగ్, కృతిసనన్ వారణాసి సందర్శనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# ఈటల రాజేందర్ గెలుపు మల్కాజిగిరిలో కష్టమేనా.?



- ఈటల రాజేందర్ కు సహకరించని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు
- మల్కాజిగిరి పార్లమెంటు స్థానంలో బిజెపి పార్టీ అభ్యర్థి ఎదురీత
- బిజెపి పార్టీ ప్రచారంలో కానరాని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు

**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ పేరును అధిష్టానం ప్రకటించిన తర్వాత మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు చాలామంది రంగంలో ఉన్న అధిష్టానం ఈటెల రాజేందర్ పేరును ఖరారు చేయడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఇప్పటివరకు ఎవరు ఈటల రాజేందర్ కు సహకరించడం లేదని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారిని కూడా ఈటెల రాజేందర్ కలిసిన దాఖలాలు లేవని, ఒక్కడే మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గంలో కార్యకర్తలను, నాయకులను కలుసుకుంటూ బిజెపి పార్టీని గెలిపించాలని ప్రచారం చేసుకుంటూ కొంతమంది సీనియర్ నాయకుల సహకారంతో ముందుకు పోతున్నారు. తాను రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సేవలు చేశానని చెప్పుకునే ఈటల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీ పెట్టిన రాజకీయ బిక్ష వల్లనే ఈరోజు ఈటల రాజేందర్ ఈ స్థాయికి ఎదగాడని నమ్మిన వారిని పక్కన పెట్టడంలో ఈటలకు పోటీ ఎవరూ లేరని, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరడంతో బిజెపి పార్టీకి మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో బలమైన నాయకులు కానీ కార్యకర్తలు కానీ లేకపోవడం, ఈటెల రాజేందర్ అన్ని తానై చూసుకోవడం మల్కాజ్గిరి పార్లమెంటు స్థానం దేశంలోని పెద్దది కావడం ఈటల రాజేందర్ కు తలనొప్పిగా మారిందా.? పార్టీ అభ్యర్థిగా ప్రకటించాక పార్టీలో పనిచేసే నాయకులు కొంతమంది కార్యకర్తలు కూడా పార్టీకి దూరంగా ఉంటున్నారంటే పార్టీలో సమన్వయ లోపం, ఇప్పటికైనా అందర్నీ కలుపుకొని పోదామన్న ఆలోచన లేకపోవడం, బడుగు బలహీన వర్గాలకు బీసీలకు మల్కాజ్గిరి నియోజకవర్గం పై గట్టిపట్టు ఉన్నా కూడా బిజెపి పార్టీ బీసీ అభ్యర్థులు ప్రకటించిన బీసీ నాయకులు ఎవరు ఈటలకు సహకరించడం లేదంటే పార్టీ పై అలకన లేక ఈటెల పేరు ప్రకటించాక పార్టీకి దూరంగా ఉంటున్నారా.? బిజెపి పార్టీ కేంద్ర నాయకత్వం తెలంగాణ రాష్ట్రంలో 10 పార్లమెంటు స్థానాలను గెలవాలన్న కసితో పని చేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేసిన బిజెపి పార్టీ నాయకులు తమ పార్లమెంటు స్థానంలో తాము గెలిస్తే చాలని అక్కడికే పరిమితమవుతున్నారు తప్ప మిగతా పార్లమెంటు స్థానాలపై ప్రచారం కూడా చేయలేని దుస్థితిలో బిజెపి పార్టీ నాయకులు ఉన్నారంటే పార్టీ కేంద్ర నాయకులపై ఆధారపడి ముఖ్యంగా మోడీ పేరు లేకుండా తెలంగాణలో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలవగలరా.? తెలంగాణలో బిజెపి పార్టీ కార్యకర్తలకు గాని ప్రజలకు గాని చేసింది ఏమీ లేదని మోడీ పేరు లేనిదే బిజెపి పార్టీ అభ్యర్థులు ముందుకు పోయే పరిస్థితి ఎక్కడ లేదని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పట్టుమని పది స్థానాలు కూడా గెలవ లేదంటే బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఏ స్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు, ఇప్పుడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో గత ఎన్నికల్లో నాలుగు పార్లమెంటు స్థానాలు గెలిచిన ఈసారి ఆ నాలుగు స్థానాలు గెలవడం కూడా అతి కష్టంగానే మారిందని, గెలిచిన అభ్యర్థులు తమ నియోజకవర్గంలో బిజెపి పార్టీ నాయకులకు ప్రజలకు చేసిందేమీ లేదని, కేంద్రంలో మోడీ, అమిత్ షా, పేర్లు చెబుతూ తెలంగాణలో ముందుకు వెళ్తున్నారే తప్ప, పార్టీకి కార్యకర్తలకు, ప్రజలకు చేసింది ఏమిటని బిజెపి నాయకులే ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన బిజెపి పార్టీ నాయకులు ప్రచారంలో ముందుండాలని ఇలానే ప్రచారం చేసుకుంటూ పోతే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి గత పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన నాలుగు స్థానాలు కూడా రాకుండా పోతాయని, బిజెపి పార్టీకి కష్టపడి పార్టీ జెండాలు మోసిన కార్యకర్తలకు కాదని బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వారికి పార్టీలో టికెట్ ఇవ్వడం కూడా కొంతమంది నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీలో జెండా మోసే నాయకుడికి టికెట్ లేదు, కానీ పార్టీని విమర్శించి పార్టీ నాయకుల పై విమర్శలు గుప్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు రెడ్ కార్పెట్ వేసి రాగానే బిజెపి పార్లమెంటు ఎన్నికల అభ్యర్థిగా ప్రకటించారంటే బిజెపి పార్టీ లో నాయకులు కరువయ్యారా.? మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గంలో బిజెపి పార్టీ సీనియర్లు ఎక్కడ ప్రచారంలో కనిపించడం లేదని మరి ముఖ్యంగా వీరేందర్ గౌడ్ లాంటి నాయకులు ఇప్పటికి ప్రచారంలో పాల్గొనక పోవడం వీరేందర్ గౌడ్ ను నమ్ముకొని ఉన్న పార్టీ నాయకులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు అంటే బిజెపి పార్టీ లో మల్కాజిగిరి నియోజకవర్గం లో పార్టీ అభ్యర్థిని ఓడించాలని కొంతమంది నాయకులు నిర్ణయించుకొని పార్టీకి దూరంగా ఉంటున్నారా.? బిజెపి పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, వీరేందర్ గౌడ్, హరీష్ రెడ్డి, మరి ఎందరో నాయకులు బిజెపి పార్టీలో బలంగా ఉన్న వీరు ఎవరు ఈటెల రాజేందర్ కు సహకరించడం లేదంటే బీజేపీ పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు స్థానంలో అభ్యర్థికి కష్టాలు తప్పడం లేదు. బిజెపి పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిని ప్రకటించగానే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు హరీష్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండడం, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న నాయకులు ఎవరు కూడా ఈటల రాజేంద్రకు సహకరించకపోవడం చూస్తుంటే మల్కాజ్గిరి నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థికి కష్టాలు ఓటమి తప్పదా అని స్థానిక ప్రజలు ముచ్చటించుకుంటున్నారు. ఇప్పటికైనా పార్టీ పెద్దలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో పార్టీ విజయానికి సహకరించని నాయకులతో చర్చించి పార్టీ విజయానికి సహకరిస్తారో, లేక ఓటమెరుగని ఈటెల రాజేందర్ ను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించినట్టే, మరోసారి మల్కాజిగిరి బిజెపి పార్టీ నాయకులు ఈటెల రాజేందర్ ను ఓడిస్తారో గెలిపించుకుంటారో వారి చేతిలోనే ఉంది, అధినాయకత్వం నిర్ణయం ఎలా తీసుకుంటుందో వేచి చూడాలి.

# ఏసీబీకి చిక్కిన డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్

- రూ.18 వేలు లంచం తీసుకుంటూ అరెస్ట్
- ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్






**మిర్యాలగూడ (ప్రశ్న న్యూస్)** అవినీతికి పాల్పడుతున్న నల్గొండ డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రూ.18 వేలు లంచం తీసుకుంటు ఉండగా తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మిర్యాలగూడ మండలం కొత్తగూడెం లోని నూకల వెంకట్ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆస్పత్రిలో ఫార్మసీకి అనుమతి ఇచ్చేందుకు సోమశేఖర్ రూ.20వేలు లంచం డిమాండ్ చేయగా బాధితుడు డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్‌కు రూ. 18 వేలు ఇస్తూ ఏసీబీకి చిక్కారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ పక్కా ప్రణాళికతో ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు.

# అబద్ధాలు చెప్పి అధికారంలోకి కాంగ్రెస్

- పదేళ్లలో ప్రజలను పట్టించుకోని బిజెపి
- ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుంది
- కోస్గి సభలో హరీస్ రావు విమర్శలు



**నారాయణపేట (ప్రశ్న న్యూస్):** మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీలు ఇస్తామని ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం నాడు జిల్లాలోని కోస్గిలో పర్యటించారు. ఈ సందర్భంగా నేతలకు లోక్‌సభ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. 10 ఏళ్లు బీజేపీ అధికారంలో ఉందని.. ప్రజలకు ఏం చేసిందని ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఒక్క మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కాలేజ్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలే దని నిలదీశారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరికి రూ. 500 బోనస్ ఏమైందన్నారు. రైతు భరోసా కింద రూ.15 వేలు ఎక్కడని నిలదీశారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసిందని ధ్వజమెత్తారు.

సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగ ల్‌లో అయిన పథకాలు వస్తున్నాయి అనుకున్నా కానీ ఇక్కడ కూడా రావట్లేదని అన్నారు. అంద ర్నీ మోసం చేసిన కాంగ్రెస్‌ని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కొడం గల్‌లో ఫార్మా సిటీ కోసం హకీమ్‌పేట, పోలేపల్లి, రైతులకు చెందిన భూములను బలవంతంగా గుంజుకుంటున్నారని రైతులు తనకు లేఖ ఇచ్చారని తెలిపారు.

రైతులు ఎవ్వరు కూడా బాధపడవద్దని... ఆ బాధిత రైతుల పక్షాన అవసరం అయితే అసెంబ్లీలో కొట్లాడుతానని ధైర్యం కల్పించారు. మహబూబ్‌నగర్‌బీఆర్ఎస్ అభ్యర్థిశ్రీనివాస్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

# ఎలక్టోరోల్ బాండ్లపై మోడీ సుద్దులు

- అవినీతి బయటపడంతో వరుస ఇంటర్వ్యూలు
- మండిపడ్డ రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** లోక్ సభ ఎన్నికలు -2024కు ముందు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన ఎలక్టోరల్ బాండ్ల విషయంలో కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో పట్టుబడినందుకే ప్రధాని ఇంటర్వ్యూలు ఇస్తున్నారని రాహుల్ గాంధీ ఆక్షేపించారు. ఎలక్టోరల్ బాండ్‌లలో పేరు, తేదీ తప్పనిసరిగా ఉంటాయని, వాటి ఆధారంగా ఎప్పుడు బాండ్ ఇచ్చారో తెలుసుకోవచ్చని అన్నారు. ముందుగా దర్యాప్తు సంస్థలు చర్యలు తీసుకున్నాక నేతలు డబ్బులు సంపాదిస్తారని విమర్శించారు. ఆ తర్వాత చర్యలు ఆగిపోతాయని వెల్లడించారు. ఎన్నికల్లో నల్లధనం వినియోగంపై చాలా కాలంగా చర్చ జరుగుతోందని ఎన్నికల్లో ఖర్చును ఎవరూ కాదనలేరని ప్రధాని నరేంద్ర మోదీ ఓ ఇంటర్వ్యూలో అన్నారు. అన్ని పార్టీలు ఎన్నికల విరాళాలు తీసుకుంటాయని చెప్పారు. నల్లధనాన్ని వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా ఎలక్టోరల్ బాండ్ల విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బ్లాక్ మనీని నిర్మూలించేందుకు పెద్ద నోట్లను నిషేధించామని ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల విరాళాలకు సుప్రీంకోర్టు రూ.20వేలు పరిమితి విధించిందని గుర్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల ముంగిట సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఎలక్టోరల్ బాండ్లను రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ ఆ పథకాన్ని కొట్టివేసింది. రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు, సమాచార హక్కు చట్టానికి ఎలక్టోరల్ బాండ్లు వ్యతిరేకమని పేర్కొంది. ఈ పథకం కింద ఇప్పటి వరకూ బాండ్లను కొనుగోలు చేసిన వారి పేర్లు, ఆ బాండ్ల విలువ, వాటిని స్వీకరించిన వారి వివరాలను వెల్లడించాలని స్పష్టం చేసింది.

# వరంగల్‌లో బ్రేకులు పడ్డ కారా.? లేక కాంగ్రెస్ హవానా.?

**వరంగల్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న హస్తం పార్టీ హవా వరంగల్ లో కొనసాగుతుందా? లేదా ఉద్యమాల గడ్డ వరంగల్లో బ్రేకులు పడ్డ కారు కదులుతుందా? కమలం వికసిస్తుందా..? అనే సందేహాలు ఎన్నో. సామాజిక, రాజకీయ, విప్లవోద్యమాలకు కేంద్ర బిందువు వరంగల్. ప్రజా ఉద్యమాలతో పాటు రాజకీయాల్లో రాష్ట్ర, దేశ స్థాయిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మారుతున్న రాజకీయ పరిణామాలతో తెలంగాణలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంపై ప్రధాన పార్టీలు గురిపెట్టాయి.




### ముగ్గురు అభ్యర్థులు గులాబీ పార్టీతో లింక్

వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ లో పాటు బీజేపీ, కాంగ్రెస్ ముగ్గురు అభ్యర్థులు గులాబీ పార్టీ వెళ్లిన వలస నేతలే. బిజెపి నుంచి పోటీ చేస్తున్న ఆరూరి రమేష్ 2010 నుండి బీఆర్ఎస్ లో కొనసాగుతూ రెండు సార్లు ఎమ్మెల్యేగా చేశారు. బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోవడంతో బీజేపీలో చేరి బీజేపీ అభ్యర్థిగా పార్లమెంట్ బరి లో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య కూడా బీఆర్ఎస్ గూటి పక్ష తండ్రి 2012 నుండి బీఅర్ఎస్ లో కొనసాగి ఉప ముఖ్యమంత్రిగా పని చేసి మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూ కూతురుతో కలిసి కాంగ్రెస్ లో చేరారు. ఇక బీ అర్ ఎస్ అభ్యర్థి హనుమకొండ జడ్పీ చైర్ మెన్ గా కొనసాగుతూ సుధీర్ కుమార్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగారు.

### త్రిముఖ పోటీ..

ఈ ఎన్నికల్లో త్రిముఖ పోటీ తప్పేలా లేదు. రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ గెలుపు ధీమాతో ఉండగా. బీఆర్ ఎస్ అసెంబ్లీ ఎన్నికల ఓటమితో దిద్దుబాటు చర్యలతో సత్తా చాటడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. కాషాయదళం ఈసారి వరంగల్ పార్లమెంట్ లో పాగా వేసి 40సంవత్సరాల చరిత్రను తిరగారాయాలని చూస్తుంది. బిజేపి, కాంగ్రెస్ పార్టీలు మండలాల వారిగా కార్యకర్తల సమావేశం నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని రెండు రోజుల క్రితమే ప్రకటించడంతో బీఆర్ఎస్ నేతలు రంగంలోకి దిగుతున్నారు. ఏదేమైనా ఈసారి మూడు పార్టీలు పదునైన విమర్శలతో ఢీ అంటే ఢీ అంటున్నాయి.

### బీఆర్ఎస్‌కు కంచుకోట

టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీకి అండగా ఉంది వరంగల్. 2009 నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణకు ముందు, తరువాత వరంగల్ పార్లమెంట్ లో బీఆర్ఎస్ పాగా వేసింది. 2009లో ఎస్సీ రిజర్వుడు అయిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి 3 సార్లు ఎన్నికలు జరిగాయి. 2009 కాంగ్రెస్, 2014, 2019లో టీఆర్ఎస్ భారీ మెజారిటీతో విజయం సాధించాయి. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోకి ఏడు అసెంబ్లీ నియోజకవర్గం వస్తాయి. భూపాలపల్లి, పరకాల, పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలు. ఇందులో గత అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్ పూర్ మినహా ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు విజయం సాధించారు. స్టేషన్ ఘనపూర్ లో గెలిచిన బీ అర్ ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయినా కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సులువుగా లేదు.

### అభివృద్ధి..

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రెండవ రాజధానిగా చెప్పుకొనే వరంగల్ నగరంతోపాటు వ్యవసాయంపై ఆధారపడే ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. హైదరాబాదు తరువాత రెండవ రాజధానిగా చెప్పుకోవడమే తప్ప అభివృద్ధి జరగలేదు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాజీపేట లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఎడ్ల తరబడి నగరవాసుల కలగానేమిగిలింది. నగరంలో జాతీయ స్థాయీ విద్యాసంస్థలు ఉన్న ఐటీ కంపెనీలు రావడంలేదు. నగర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే. అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉన్న నగరం అభివృద్ధికి నీచుకోవడంలేదు. ఇక రూరల్ ప్రాంతంతో వ్యవసాయ ఆధారిత ప్రాజెక్టులు లేకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గాయి. రాకరాక టెక్స్టైల్ పార్క్ వచ్చిన ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఎన్నికల ముందు హామీ లు ఇవ్వడమే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదు. ఈ సారి ప్రజలు ఎవరిని నమ్ముతారు. జాతీయ వాదమా, ప్రాంతీయ వాదమా అభివృద్ధి వాదమా ఎవరికి పట్టం కడతారో చూడాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588